



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 11, జూలై, 2025




# అడకత్తెరలో అక్క ఆక్రమణలు

- అక్క ఆక్రమణలపై పార్టీ ఫైర్
- సొంత నిర్ణయాల పట్ల రాష్ట్ర నాయకత్వం ఆగ్రహం
- కబ్జాలపై పార్టీ ఆరా
- పార్టీ నిర్ణయాల మేరకే పనిచేయాలని సూచన..?

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- పేదలకు అండగా నిలబడే పోరాటాల పార్టీలో ఉంటూ ప్రభుత్వ భూములను ఆక్రమించి పార్టీ ముసుగులో అమాయక ప్రజలను రెచ్చగొట్టి దాడులకు, హత్యా ప్రయత్నాలకు పురిగొల్పుతున్న పెద్దక్క తీరుపై ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఫైర్ అవుతున్నట్లుగా సమాచారం. ఎంతో ప్రజాదరణ కలిగిన పోరాటాల పార్టీ చర్ల మండల కమిటీ సభ్యురాలిగా ఉండి మండల కేంద్రంలో ఎకరాలకు ఎకరాలు ప్రభుత్వ భూములను ఆక్రమించిన ఓ పెద్దక్క అరాచకాలపై "సూర్య దినపత్రిక"లో వస్తున్న కథనాలను చూసి ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం పెద్దక్కపై తీవ్రంగా మండిపడుతున్నట్లు తెలుస్తోంది. కబ్జాలకు పాల్పడిందే కాకుండా వార్తలు రాస్తున్న విలేకరి ఇంటిపై, విలేకరిపై దాడులు చేసేందుకు అమాయక జనాన్ని రెచ్చగొట్టడాన్ని తీవ్ర తప్పిదంగా పరిగణిస్తూ పై నాయకత్వం పెద్దక్కకు సీరియస్ గా క్లాస్ తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

2లో

# రోడ్డు ప్రమాదంలో మహిళకు తెగిపోయిన కాలు




అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్ : కూలికి వెళ్ళి రోడ్డుపై కాలు కోల్పోయి విఘాత జీవిగా 30 నిమిషాలు తెగిపోయిన తన కాలును చూసుకొని ఏడ్చిన మహిళ. గ్రామస్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన గుండు మాధవి(25) వరి నాట్లు కోసం కూలి పనులకు వెళ్లి వస్తున్న క్రమంలో మరో పది నిమిషాల్లో ఇంటికి వెళ్ళే పోయే వారు, కానీ అన్నపురెడ్డిపల్లి గ్రామ శివారులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర తాను ప్రయాణించే ఆటోను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఆమె కాలు విరిగి ప్రక్కన పడిందని, 108 వాహనం రావడం ఆలస్యం కావడంతో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ పోలీసు వాహనంలో హాస్పటల్ కి తరలించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, గుర్తు తెలియని వాహనం కోసం గాలింపు చర్యలు చేపట్టారు.





# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

- ఆంధ్రాలో కలిపిన 5గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలి
- కొత్తగూడెం జాగృతి సమావేశంలో ఎమ్మెల్సీ కవిత



కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్రం గాడిన పడే సమయంలోనే కాంగ్రెస్ చేతిలోకి వెళ్లిందని, మళ్లీ తెలంగాణ అస్తిత్వం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన జాగృతి సమావేశంలో ఆమె మాట్లాడారు. తొలుత కవితకు కొత్తగూడెం జిల్లా జాగృతి నాయకులు ఘన స్వాగతం పలికారు. విద్యానగర్ నుంచి బైక్ ర్యాలీతో యువకులు స్వాగతం పలుకగా పోస్టాఫీస్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆమె నివాళులర్పించారు. బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించారు. కొత్తగూడెంక్లబ్‌లో జరిగిన సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకుడు, ఉద్యమ కెరటం జి.వీరన్న, వివిధ సంఘాల నాయకులకు జాగృతి కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు.

2లో



# సాయి ఎక్సలెంట్ స్కూల్‌లో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

దేశ తొలి రాష్ట్రపతి,విద్యావేత్త సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళి

2వ పేజీలో...



2లో

# నాలుగు కిలోల గంజాయి పట్టుకున్న పోలీసులు

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని తొమ్మిదోమైల్ తండా సమీపంలో గురువారం టేకులపల్లి పోలీసులు సుమారు నాలుగు కిలోల గంజాయి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మధ్యాహ్నం సుమారు 01:10 గంటల సమయంలో, టి ఎస్ 29టి 6103 అను నెంబర్ గల ఆటోలో నల్గొండ జిల్లా, మర్రిగూడకు చెందిన దుంప ప్రసాద్ అనే వ్యక్తి 4.130 కిలోల గంజాయిని

## కె.ఎల్.ఆర్ యాజమాన్యం సౌజన్యంతో బెంచీల వితరణ





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** స్వర్గీయ కే .లక్ష్మారెడ్డి జయంతి సందర్భంగా కెవిఎల్ఆర్ చైర్ పర్సన్ కె నాగమణి చేతుల మీదుగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల పాల్వంచ బోల్లోరిగూడెం పాఠశాలకు పది బెంచీలను గురువారం వితరణ చేశారు.ఈ సందర్భంగా కెవిఎల్ఆర్ గ్రూప్ చైర్మన్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల కోసం లక్ష్మారెడ్డి ఎంతో చేశారని గిరిజన అభివృద్ధి కోసం విద్యాసంస్థలను నెలకొల్పి గిరిజన అభివృద్ధికి తోడ్పడ్డారని కొనియాడారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి లక్ష్మి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న కేవిఎల్ఆర్ యజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో కె.ఎల్.ఆర్ డైరెక్టర్లు మురళి కుమార్, కాశీవిశ్వనాథం, కేవిఎల్ఆర్ విద్యాసంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ బెంచెస్ వితరణ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి లక్ష్మీ, సిబ్బంది పిడిఏ నగేష్, బి.చెన్నారావు, బి.కిషన్, ఎంగంగా, పాల్గొన్నారు.

## సాయి ఎక్సలెంట్ స్కూల్‌లో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ స్కూల్‌లో గురుపౌర్ణమి సందర్భంగా గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల సిబ్బంది దేశ తొలి రాష్ట్రపతి విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరంస్కూల్ లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను విద్యార్థులు పూలమాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ కృష్ణ ప్రసాద్(కెపి)మాట్లాడుతూ సమాజములో గురువుకు గొప్ప స్థానం ఇవ్వాలని, విద్య, వృత్తి పలు విభాగాల్లో మెలకువలు నేర్పి సమాజంలో ఎలా నడుచుకోవాలో తెలిపే గురువులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేటి సమాజంలో వస్తున్న మార్పుల కారణంగా విద్యావ్యవస్థ మసకబారిపోకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు గురువులను ఎలా గౌరవించాలో,వారితో ఎలా నడచుకోవాలో తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.విద్యాబుద్ధులు నేర్పుతున్న గురువులను గౌరవ మర్యాదలతో నడచుకునే విధంగా ఉండాలని తెలుపుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.తమ పాఠశాలలో మంచి క్రమశిక్షణతో బోధన నిర్వహిస్తూ విద్యార్థులకు, మేనేజ్మెంట్ కు సహకరించిన ఉపాధ్యాయ బృందాన్ని కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాటలు పాడుతూ,నృత్యాలు చేస్తూ అలరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శివ కుమారి,ఉపాధ్యాయులు అశోక్, సత్యవతి, నరసింహారావు, నబీన, అనిత, నవ్య, సరిత, నాగలక్ష్మి, దుర్గ భవాని, సరిత, ప్రశాంతి, వీణ, రమేష్, విజయ, ఉదయభాను, అరుణ, నందిని, విద్య, కళ్యాణి,స్నేహ, పావని, రుచిత, శిరీష, రమ్య పాల్గొన్నారు.

## నాలుగు కిలోల గంజాయి పట్టుకున్న పోలీసులు

మొదటి పేజీ తరువాయి

రెండు తెల్లని సంచులలో తన గ్రామానికి తీసుకెళ్తుండగా, వెంకట్యా తండా గ్రామ శివారున వాహనాల తనిఖీ చేస్తున్న టేకులపల్లి పోలీస్ వారు అతన్ని పట్టుకొన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినాట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ తాటిపాముల సురేష్, టేకులపల్లి ఎస్ ఐ ఏ రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## అడకత్తెరలో అక్క ఆక్రమణలు

మొదటి పేజీ తరువాయి

పేద ప్రజల బాగు కోసం వారి పక్షాన ప్రజా పోరాటాలు చేయడమే పార్టీ లైన్ అని ప్రజల పక్షాన నిలబడి వార్తలు రాసే విలేకరులపై దాడులు చేసే విష సంస్కృతికి పాల్పడితే వేటు తప్పదని పెద్దక్క ను హెచ్చరించినట్లు సమాచారం. పార్టీలో ఉంటూ తమ స్వలాభం కోసం ప్రజలను రెచ్చగొట్టి సొంత నిర్ణయాలతో దాడులు, హత్యాయత్నాలకు పాల్పడితే అమాయక ప్రజలకు జరగరానిది ఏమైనా జరిగితే పేద ప్రజలకోసమే పనిచేసే పార్టీకి చెడ్డపేరు వస్తుందని ముమ్ముందు ఇలాంటి పనులకు పాల్పడితే ఉపేక్షించబోమని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చినట్లు వినికిడి.

### అక్క భూ ఆక్రమణలపై అధినాయకత్వం ఆరా ??

అక్క భూ ఆక్రమణలపై ఇటీవల సూర్య దినపత్రికలో వరస కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో భూ ఆక్రమణలపై పార్టీ అధినాయకత్వం ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. నిజంగానే అక్క పెద్ద ఎత్తున భూ ఆక్రమణలకు పాల్పడిందా?అన్న కోణంలో పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల బాధ్యులకు ఈ విషయం అప్పగించినట్లు తెలుస్తుంది....త్వర త్వరగా విచారణ చేపట్టి అక్క భూ ఆక్రమణ లెక్క తేల్చాలని, నిజంగానే భూ ఆక్రమణలకు పాల్పడితే పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని సైతం భావిస్తున్నట్లు తెలుస్తుంది.....ఇదే విషయమై విచారణ సవ్యంగా సాగితే అక్క ఆక్రమణలు పెద్ద ఎత్తున బయటికి వస్తాయనే అభిప్రాయాలు లేకపోలేదు....ఇక ఆ పార్టీలో ఉన్న కొందరు కార్యకర్తలు సైతం ఇదే కోరుకుంటున్నట్లు తెలుస్తుంది.. అక్క ఆక్రమణలకు ఈ విధంగానైనా చెక్ పడుతుందని లోలోపల సంతోషపడుతున్నట్లు వినికిడి.పైకి అండగా నిలిచినట్లు కనిపించినప్పటికీ కొందరు నాయకులకు సైతం అక్క భూ క్రమణలకు పాల్పడడం మింగుడు పడటం లేదనేది నిజం...

### మధనపడుతున్న మండల నాయకత్వం

అక్క తీరుతో విసిగి వేసారిన మండల నాయకత్వం సైతం మల్లగుల్లాలు పడుతున్నట్లు వినికిడి.రాష్ట్ర నాయకత్వం నుండి సిరియస్ హెచ్చరికలు రావడంతో మండల నాయకులు సైతం అక్క విషయమై ఏం చేద్దాం? అనే సమాలోచనలో పడినట్లు తెలుస్తోంది.అక్క వ్యవహారం ఇలాగే కొనసాగితే తమకు తమ పదవులకు ముప్పు వాటిల్లే ప్రమాదముందని మధన పడుతున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే అక్క వింత పోకడలతో మండలంలో పార్టీ ప్రతిష్ట దిగజారిపోతుందని...ఇక తమ పార్టీకి,పదవులకు సైతం తీవ్ర నష్టం చేసే అవకాశం ఉందని మండల నాయకులు సన్నిహితుల వద్ద వాపోతున్నట్లు వినికిడి అయితే ఇప్పటికిప్పుడు ఏం చేసినా అది అటు అధినాయకత్వంతో పాటు జిల్లా నాయకులు సైతం చెడ్డ పేరు తీసుకొస్తుందని కొన్నాళ్లపాటు అక్క విషయమై సైలెంట్ గా ఉండటమే బెటర్ అనే భావనకు వచ్చినట్లు తెలుస్తుంది.అక్క భూఆక్రమణల వ్యవహారం తమకు ఎక్కడ అంటుతుందోనని కొందరు నాయకులు భయపడుతుంటే మరికొందరు నాయకులు మాత్రం పార్టీకి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్న వారిపై క్రమశిక్షణాచర్యలు తీసుకుంటే మరొకరు ఇలాంటి పనులు చేయకుండా ఉంటారని యోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఏది ఏమైనా పేద ప్రజలు అమితంగా అభిమానించే పోరాటాల పార్టీకి మచ్చ తెచ్చే విధంగా కబ్జాలకు, దాడులకు, హత్యా ప్రయత్నాలకు తెగబడుతున్న నాయకులపై క్రమశిక్షణాచర్యలు తీసుకొని వారు ఆక్రమించిన భూములను కూడా పేద ప్రజలకు దక్కే విధంగా పోరాటాలు చేయాలని మండల ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నారు. అక్క ఆక్రమణలపై మరో కథనం “మీకు ఇంతే.... నాకే అంతా” రేపటి సూర్య దినపత్రికలో చదవండి.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే







ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను, గ్యారెంటీలు ఇచ్చి ఒక్కటీ కూడా సక్రమంగా అమలు చేయలేదని , విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500, దివ్యాంగులకు రూ.8 వేల పెన్షన్, ఇతర పింఛన్‌దారులకు రూ.4 వేలు ఇస్తానని, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ద్వారా తులం బంగారం ఇస్తానని హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ యావత్తు తెలంగాణ సమాజాన్ని మోసం చేసిన మోసగాడు రేవంత్ రెడ్డి అని ధ్వజమెత్తారు. జై తెలంగాణ అనని వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని, అసమర్థ ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి అవసరమా? అని ఆమె ప్రశ్నించారు.స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనన్నారు. సింగరేణిలో కార్మికుల సంక్షేమం, హక్కులు గాలికి వదిలేశారని బొగ్గు గనులను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని, ప్రైవేట్ పరం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఐదు గ్రామాలను (యటపాక, కన్నాయిగూడెం, గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం) తిరిగి తెలంగాణలో కలుపాలని కవిత అన్నారు. ఈ అంశంపై ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి లేఖలు రాస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాధవి, జిల్లా అధ్యక్షురాలు పవన్, గోపు సదానందం, ఎండి.హుస్సేన్, బుద్ది మధుసూదననావు, భూపతి శ్రీనివాస్, రవి, శ్రీనివాసరావు, ఇర్ఫాన్, టీబీజీకేఎస్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ కాపు కృష్ణ, రాజేంద్రప్రసాద్, రెంటపల్లి మాధవీలత, సింధు తపస్విని, మధుబాబు, ప్రసాద్ గౌడ్, రాజుగౌడ్, నవతన్, తదితరులు పాల్గొన్నారు.

## రేగా కాంతారావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి వనమా



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తల్లి బుధవారం మరణించారు.ఈ విషయం తెలిసి కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ వారి స్వగృహమైన కరకగూడెం గ్రామానికి వెళ్లి రేగా కాంతారావు తల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేసారు. నివాళులర్పించిన వారిలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల వీరయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిష్ నాయుడు, తెలంగాణ సురేష్, భూక్యా వీరన్న, పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల తదితరులు ఉన్నారు.

## వంశీ చంద్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్, డిసిసి అధ్యక్షులు దుర్గా ప్రసాద్



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం,స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జ్ గా నియమితులైన ఏఐసీసీ మాజీ కార్యదర్శి,మాజీ శాసనసభ్యులు చల్ల వంశీ చంద్ రెడ్డిని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు.గురువారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వంశీ చంద్ రెడ్డిని ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు.కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చెయ్యాలని మండల నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగిలాల్ నాయక్, ఓబీసీ మండల అధ్యక్షులు ఆర్కె నాయుడు, సేవాదళ్ సెల్ అధ్యక్షులు కిసాన్ నాయక్, బీసీ నాయకులు మెంతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దిండిగాల రాజేందర్ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ పుట్టినరోజు వేడుకలను స్థానిక జగదాంబ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఘనంగా జరుపుకున్నారు. తొలుత మాజీ శాసనసభ్యులు బానోత్ హరిప్రియ నాయక్ కట్ చేసి రాజేందర్ కు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురు పౌర్ణమి పర్వదినాన రాజేందర్ జన్మదినం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.అనంతరం కార్యకర్తలు ఆసుపత్రి ఆవరణలో మొక్కను నాటి ,ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. అదేవిధంగా కరెంట్ ఆఫీస్ వద్ద గల ప్రభుత్వ వైద్యశాల లోని 30 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సిలువేరు సత్యనారాయణ, దేవిలాల్ నాయక్ , తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇల్లందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు మహమ్మద్ జాఫర్ హుస్సేన్, పార్టీ నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు,నభి, లాల్ సింగ్, మాజీ కౌన్సిలర్లు కటకం పద్మావతి, చీమల సుజాత,సంద బిందు, తోట లలిత శారద, మహిళ సంఘం నాయకులు ధనలక్ష్మి,నారాయణమ్మ, కొక్కు సరిత తదితరులు పాల్గొన్నారు.

# గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన**





**అశ్వారావుపేట రూరల్, సూర్య (మేజర్ న్యూస్) –** స్థానిక అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రి ఆవరణలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ వారు సౌజన్యంతో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో నొప్పులు, ఎముకల జాయింట్స్, బిపి, షుగర్, కిడ్నీ, స్త్రీల వ్యాధుల విభాగాలలో 200 మంది ప్రజలకు ప్రసిద్ధమైనటువంటి వైద్యులు పరీక్షలు నిర్వహించి, సలహాలు సూచనలు అందించి, ఉచితంగా మందులను అందజేశారు. అదేవిధంగా రక్తపోటు తనిఖీలు, షుగర్ పరీక్షలు, డెన్సిటీ టెస్ట్ లను ఉచితంగా నిర్వహించారు. ప్రథమగా క్యాన్సర్ సంబంధించిన వ్యాధుల నిర్ధారణ టెస్టులు ఉచితంగా నిర్వహించారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఇలాంటి మంచి కార్యక్రమంను ప్రజలకు నిర్వహించినందుకు గాను గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాదు ఆసుపత్రి యాజమాన్యానికి,సిబ్బందికి స్థానిక కాంగ్రెస్ నాయుకులు అభినందనలు తెలియజేసారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగికి ఆర్థిక సహాయం అందజేసిన ఉపాధ్యాయులు



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల విధి నిర్వహణలో భాగంగా ద్విచక్ర వాహనంపై ఖమ్మం నుండి లక్ష్మీదేవిపల్లి వస్తున్న ఎస్ఎస్ఎ కాంట్రాక్ట్ ఉద్యోగి బత్తుల రాజేష్ ఏన్కూరు మండల సరిహద్దులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు.గురువారం లక్ష్మీదేవిపల్లిలో జరిగిన రాజేష్ దశదిన కర్మలో మండల ఉపాధ్యాయులు పాల్గొని వారి కుటుంబానికి ఆర్థిక సహకారం అందజేసి దాతృత్వాన్నిచాటుకున్నారు.లక్ష్మీదేవిపల్లి మండల విద్యాశాఖ అధికారి పి కృష్ణయ్య నేతృత్వంలో రాజేష్ మండలంలో అందించిన సేవలను కొనియాడుతూ మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీల సహకారంతో సమిష్టిగా రూ 1లక్ష 87వేలను మండల ఉపాధ్యాయుల నుండి విరాళంగా సేకరించి వారి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పి.కృష్ణయ్య, హేమచంద్రపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, మైలారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజమౌళి, లక్ష్మీదేవిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండలరావు ఉపాధ్యాయులు బి రాములు, ఆనందరావు, రత్నాకర్, పద్మావతి, సీఆర్పీలు రమేష్, హతిరామ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

**ఉపాధ్యాయులను సన్మానించిన ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం**





**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పలు పాఠశాలల్లో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. మార్గదర్శిని హై స్కూల్, మెయిన్ రోడ్ హై స్కూల్, ప్రియదర్శిని హై స్కూల్‌లలో ఉపాధ్యాయ వృత్తిలో సేవలందిస్తున్న ఉపాధ్యాయినీలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకురాలు పుల్లూరు జ్యోతి మాట్లాడుతూ గురువులు సమాజ నిర్మాణంలో కీలకమైన పాత్ర పోషిస్తున్నారన్నారు. విద్యార్థులకు శ్రద్ధ, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలతో కూడిన నైతిక జీవనవిధానాన్ని నేర్పిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు. ఇలాంటి మహాత్కార్యాన్ని నిర్వహిస్తున్న ప్రతి గురువుకు మనస్పూర్తిగా ధన్య వాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం సభ్యులు కందె సావిత్రి, పొద్దుటూరి మణి, అర్వపల్లి విజయలక్ష్మి, యెలుగూరి జయశ్రీ, మహాసభ పట్టణ, మండల, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, కందె రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్,యెలుగూరి మధుబాబు, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస లబ్ధిదారులను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి : కాంపాటి నరేష్

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకానికి అనేకమంది నిరుద్యోగులు దరఖాస్తు చేసి 2నెలలు గడుస్తున్నా లబ్ధిదారులను ప్రకటించక పోవడం చాలా బాధాకరమని బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి కాంపాటి నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇచ్చే రుణాలతో ఏదోఒక వ్యాపారం చేసుకొని బ్రతకాలని అనుకుంటున్న నిరుద్యోగులకు చేదు జ్ఞాపకంగానే మిగిలిందనీ, ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులను గుర్తించి పథకాన్ని అమలుచేయాలని నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.



# పెట్రోల్ బంక్‌కు వ్యతిరేక దీక్షలో పాల్గొన్న ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు

**నిరసనగా పిండ ప్రధానం**





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ఆర్టీసీ అధికారులు పెట్రోల్ బంక్ నిర్మాణానికి ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇవ్వడంతో బంక్ నిర్మాణాన్ని ఆపేయాలని గత 11 రోజులుగా గ్రామస్తులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలో మండల ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం పాల్గొని దీక్షకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని ఆపివేయాలని ఆర్టీసీ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పెట్రోల్ బంకుకు వ్యతిరేకంగా నిరసన చేస్తూ పిండ ప్రదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా పెట్రోల్ బంకు నిర్మాణాన్ని విరమించే వరకు రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు బస్టాండ్ పరిరక్షణ కమిటీ సభ్యులు, జనసేన పార్టీ అధ్యక్షుడు షేక్ రహీం, సున్నం శ్రీనివాసరావు, వలీ, ఆదివాసి సంఘం నాయకులు బందారు సూర్యనారాయణ, షేక్ దస్తగీర్, బజ్జూరి శ్రీనివాసరావు, మేకల ఉపేంద్ర, షేక్ ఖాసీం, ఉడతనేని విశ్వేశ్వరరావు, సత్యం బాబు, పాల్గొన్నారు.

# వయోవృద్ధుల మల్టీ డే కేర్ సెంటర్ కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా సంక్షేమ శాఖ అధికారి జే.యమ్.స్వర్ణలత లెనిన**



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) –** జిల్లాలో వయోవృద్ధుల కొరకు మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్ నడుపుటకు స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి జే.యమ్.స్వర్ణలత లెనిన గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్ నిర్వహించే వారు తెలంగాణ సొసైటీ రిజిస్ట్రేషన్ 2001 లేదా ద కంపెనీస్ యాక్ట్ 1956 లేదా ఇండియన్ ట్రస్టు యాక్ట్ 1882 ద్వారా రిజిస్టర్ అయి ఉండాలన్నారు. ఎన్.జి.ఓ. లేదా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఓల్డ్ ఏజ్ హోమ్ లేదా చిల్డ్రన్స్ హోమ్ లేదా షెల్టర్ హోమ్స్ నిర్వహించడంలో కనీసం మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలన్నారు. ఎన్జీవో లేదా సీనియర్ సిటిజన్ అసోసియేషన్ బ్లాక్ లిస్టులో ఉండడం, ఫైనాన్సియల్ ఫ్రాడ్ కేసుల్లో ఉండటం వంటి దరఖాస్తులు తిరస్కరించబడునని తెలిపారు. ఆసక్తి గల ఎన్జీవో లేదా సీనియర్ సిటిజన్ అసోసియేషన్స్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ పెట్టుకొనుటకు దరఖాస్తులను జిల్లా సంక్షేమ శాఖ వారి కార్యాలయం, ఐ.డి.ఓ.సి. పాల్వంచలో ఈ నెల 15 వ తేదీ లోగా అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు 6301981960, 8331006010 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# పాండురంగాపురంలో పోలంబాట కార్యక్రమం



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ రూరల్‌లోని పాండురంగాపురం గ్రామంలో గురువారం పోలంబట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈ (సేఫ్టీ ఆఫీసర్) పాల్గొని రైతులు, వినియోగదారులకు పలు విషయాలను వివరించారు. దీనిలో భాగంగా ప్రమాదాల కారణాలు, మోటార్లు, ఇళ్లలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, వ్యక్తిగత భద్రత, ఎర్తింగ్ ప్రాముఖ్యత గురించి వివరించారు. డిఎస్ఎం (డిమాండ్ సైడ్ మేనేజ్మెంట్) చర్యల ప్రాముఖ్యత, కెపాసిటర్ బ్యాంకుల ప్రాముఖ్యత, టోల్ ఫ్రీ నంబర్ 1912 దాని ఉపయోగాల గురించి తెలిపారు. రైతుల నుండి ఎటువంటి రుసుము వసూలు చేయకుండా వ్యవసాయ పంపు సెట్ల వాస్తవ మోటార్ లోడ్‌లను నియంత్రించడం, టిజి ఎన్‌పిడిసిఎల్ వినియోగదారుల సేవను మెరుగుపరచడానికి, విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి తీసుకుంటున్న వివిధ చర్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఓ అండ్ ఎం సిబ్బంది హాజరై లైన్ లోపాలను సరిచేశారు.

# అందరికీ అందుబాటులోకి ఉర్దూఘర్ షాదిఖానాలు

### ఉర్దూఘర్ అధ్యక్షులు డాక్టర్ నయీమ్ ఖురేషి



కొత్తగూడ అర్బన్ ,సూర్య(మేజర్‌న్యూస్)- కొత్తగూడెం ఉర్దూఘర్ షాదీఖానాల అభివృద్ధి పనులు మరికొద్ది రోజుల్లో ప్రారంభమవుతాయని రాష్ట్ర మైనార్టీ నాయకులు ఉర్దూఘర్ అధ్యక్షులు డా.నయీమ్ ఖురేషి పేర్కొన్నారు. గురువారం నయీమ్ ఖురేషి కార్యాలయంలో కార్య నిర్వాహక కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఖురేషి మాట్లాడుతూ ఉర్దూ ఘర్ 2008 వ సంవత్సరంలో నిర్మించి ఇప్పటికీ సుమారు 17 సంవత్సరాలు అవుతోందని ఇప్పుడు దీనికి మరమ్మత్తుల అవసరమని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి సిఎస్ఆర్ నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు.తద్వారా మరమ్మతులు, అభివృద్ధి పనులు మరి కొద్ది రోజుల్లో ప్రారంభమవుతాయని తెలిపారు.ఉర్దూఘర్ పై నిర్మించిన పై అంతస్తు ఇప్పటి వారికి కాంట్రాక్టర్ మేనేజింగ్ కమిటీ వారికి హ్యాండ్ఓవర్ చేయలేదని దీనికి సంబంధించి ఉర్దూఘర్ కన్వీనర్ కొత్తగూడెం తాసిల్దార్ కి పై అంతస్తు మేనేజింగ్ కమిటీ వారికి హ్యాండోవర్ అప్పగించాలని వినతి పత్రాన్ని సమర్పించామని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు కుల మతాలకు అతీతంగా శుభకార్యాలకు ఫంక్షన్ హాల్ వినియోగించుకోవాలని కోరారు. నిరుపేద కుటుంబాలకు, సోషల్ అవేర్నెస్ కార్యక్రమాలకు కేవలం రూ.3 వేలు చెల్లించి వినియోగించుకోవాలని కోరారు. ఫ్యూన్ బస్తీ షాదీఖానా వినియోగంలో ఉందని త్వరలో పూర్తి వినియోగంలోకి వస్తుందని శుభకార్యాలకు పెళ్లిళ్లకు ముస్లిం సోదరులకు మహిళా ఇస్లామిక్ ఇస్తమాలకు అవసరం ఉన్నవాళ్లు పూర్తి ఉచితంగా వినియోగించుకోవచ్చునని తెలిపారు. అదేవిధంగా కొత్తగూడెం మొర్రేడు వాగు వద్ద ఉన్న ఖాబ్రాస్తాన్ స్మశాన వాటికకు సిసి రోడ్డుకు సంబంధించి రూ 20 లక్షలు నిధులు ఎమ్మెల్యే కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా చొరవతో మంజూరు అయ్యాయని అతి త్వరలో సీసీ రోడ్డు పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్యే కూనంనేని సాంబశివరావు, సాబీర్ పాషాకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎండీ జుబైర్, సెక్రటరీ మహమ్మద్ షరీఫ్, కోశాధికారి జావేద్ సాటే, ఏడబ్ల్యు ఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి అమీర్ ఖాద్రి, ఎండీ .గౌస్, బాబ్జాని ఖాన్, ఎండీ.జమాల్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- మండల పరిధిలోని శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో లక్ష్మీదేవి పల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశంలో గురువుల పాత్ర ఎంతగానో ఉందని గురువు లేనిదే ఏ రంగంలోనైనా పురోగతి ఉండదని గురువే సృష్టికి మూలధారమని ఆయన అన్నారు అనంతరం ఉపాధ్యాయులకు, డాక్టర్లకు, యోగ గురువులను సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పోలారపు. పద్మ , వైస్ ప్రిన్సిపల్ పూర్ణ చందర్ రావు , డాక్టర్ వెంకన్న, విద్యా ప్రవీణ, ఏ . వెంకటేశ్వర్లు, పి.సుస్మిత, జి.మధు, ఎస్.సునీత, వి.అంజనీ దేవి, ఎన్. అనిత, వెంకట రమణ, అరుణ, శ్రీలత, బాలు లక్ష్మీనారాయణ, జ్యోతి, ప్రముఖ యోగ గురువులు గుమలాపురం. సత్యనారాయణ , పిల్లలమర్రి. వర ప్రసాద్ బిజెపి నాయకులు. నవీన్ కుమార్. శివాజీ. కవిత. ధనలక్ష్మి. వెంకన్న. అరుణ. కళావతి. రఘు. నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంటలపై అవగాహన



టేకులపల్లి సూర్య (మేజర్‌న్యూస్)- మండల కేంద్రమైన టేకులపల్లిలోని బేతంపూడి సొసైటీ ఆవరణలో పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు అధ్యక్షతన వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పంటలపై గురువారం అవగాహన కల్పించారు. న్యానో యూరియా, న్యానో డిఏపి, మునగ సాగు, ఫామాయిల్ సాగు, పంట ఎదుగుదల, భూసారం గురించి రైతులకు వివరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, ఇల్లందు ఏడిఏ.జి.లాల్ చంద్, మండల వ్యవసాయ అధికారి ఎన్. అన్నపూర్ణ, ఏఇఒ శ్రావణి, పిఏసి ఎస్ డైరెక్టర్ ఉదయ్ , సిబ్బంది, రైతులుతదితరులు పాల్గొన్నారు.

# భజన మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకల పూజలు

### పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - గురు పౌర్ణమి సందర్భంగా పాత పాల్వంచ గడియకట్ట లోని శ్రీ షిరిడి సాయిబాబా భజన మందిరంలో గురుపూజ మహోత్సవం పూజలు ఘనంగా నిర్వహించారు. దేవాలయం ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు చిలుకూరి దినకర్ శాస్త్రి, దాసోజు సతీష్ శర్మలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదు దేవాలయాల అర్చకులకు, ఐదుగురు ఉపాధ్యాయులకు, దాతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూజలకు వచ్చిన వెయ్యి మంది భక్తులకు మహిళలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త ముత్యాల కోటేశ్వర రావు, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, గంధ మల్ల రాజయ్య, బోర్వెల్ వెంకటేశ్వరరావు, పాశం నాసరయ్య, పుప్పాల వెంకటేశ్వర్లు, బొందుల శేషగిరిరావు, కట్ట శ్రీనివాసరావు, ముదిగొండ శ్రీనివాసరావు, పాశం గోపాలరావు, కట్టా నరసింహారావు, సిహెచ్ జనార్దన్ రెడ్డి, గూడపాటి నాగేశ్వరరావు, ప్రభాకర్, బొద్దు రమేష్, కట్టు శ్రీనివాసరావు, మల్లెల నాగేంద్రరావు, పేరసాని కేశవ్, వంగా రమేష్, సుధాకర్, హరికృష్ణ, కోసూరి కిరణ్, మసనం శరత్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కందుకూరి రాము ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్, జగన్నాథం అజిత్, చింతల చెరువు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంగా ఉన్న కాంగ్రెస్ నేతలను కలిసిన పాత మిత్రులు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- ఒకప్పుడు ఇల్లందు పట్టణంలో కాకలు తీరిన నేతలు వీరు.. వృద్ధాప్యం రాకపోయినప్పటికీ కొన్ని దీర్ఘకాలిక వ్యాధుల మూలంగా ఇంటికె పరిమితమై ఉంటున్నారు. పాతఇల్లందులు పాడు లో నివసిస్తున్న కాంగ్రెస్ నాయకులు కూతురు ఐలయ్య, మల్లెల డేవిడ్ లను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావేరి కొమరయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సుదర్శన్ కోరి, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి జగన్నాథం, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ జొన్నల ఉపేందర్ నాథ్, నెల్లూరు సైదులు గురువారం నాడు వారి స్వగృహాలకు వెళ్లి పలకరించి అప్పటి విశేషాలను కాసేపు నెమర వేసుకున్నారు.కూతురు ఐలయ్య ఒకప్పుడు ఇల్లందు కాంగ్రెస్ నేత, సింగరేణి ఉద్యోగి, వైన్ షాప్, లారీ ఓనర్ గా వివిధ వ్యాపారాలు చేసిన ఘనుడు. గత నాలుగైదు సంవత్సరాలుగా పక్షవాతం రావడంతో ఇంటికె పరిమితమయ్యాడు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమమైనా ముందుండి తన సహచరులైన చొప్పరి రాజమల్లు, లిక్కి కృష్ణారావు, హబీబ్ బేగ్, గులాం రసూల్, రామిశెట్టి జగన్నాథం, భోగా నందకిషోర్, కొప్పుల వెంకటేశ్వరరావు, బంగారు మల్లేష్ తదితరులతో కలిసి ఎంతో అట్టహాసంగా నిర్వహించేవారు. ఆనాడు జిల్లా,రాష్ట్ర కాంగ్రెస్ సభలకు వెళ్లాలంటే వారం రోజుల ముందు నుండే ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి ఎంతో ఉత్సాహంగా కాంగ్రెస్ కార్యకర్తలు వెంటవేసుకుని వెళ్లేవారు. అంతేకాకుండా ఐలయ్య వార్డు కౌన్సిలర్, ఐఎన్ టియుసి లో కూడా ఆయన పని చేశారు. ఇకపోతే మల్లెల డేవిడ్ తన చిన్ననాటి నుండి కాంగ్రెస్ అభిమానిగానే ఉంటున్నాడు. సింగరేణి ఉద్యోగం చేస్తూ ఐ ఎన్ టి సి లో ప్రముఖ పాత్ర వహించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా కూడా డేవిడ్ పనిచేశారు. ప్రస్తుతం ఆయన వయసు మీరడంతో ఇంటి వద్దనే ఉంటున్నారు.

## మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం



ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కృష్ణ దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో మూకమామిడిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 35 మంది సాధారణ చిన్న రుగ్మతలకు చికిత్స చేపించుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ దీపక్ రెడ్డి వ్యక్తిగత పరిశుభ్రత గురించి విద్యార్థులందరికీ వివరించారు. అనంతరం ఈ కళాశాలలో వంటగది, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్ లు శానిటేషన్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శ్రీకృష్ణ, ఎంఎల్హెచ్పి పూజా ప్రసన్న, హెల్త్ అసిస్టెంట్ హనుమంతరావు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉచితంగా విత్తనాలు ఎరువులు ఇవ్వాలి

### అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకుల డిమాండ్



ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - ఆదివాసీ రైతులకు ఉచితంగా విత్తనాలు ఎరువులు సొసైటీల ద్వారా ఇవ్వాలని, బ్యాంకులో ఉన్న రుణాలను మాఫీ చేసి రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు ఎస్ కె ఉమర్ అఖిల భారత రైతు కూలి సంఘం డివిజన్ కార్యదర్శి కుంజకృష్ణలు డిమాం చేశారు.గురువారం అఖిలభారత రైతు కూలీ సంఘం మండల కమిటీ సమావేశం మడి చంద్రం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, రైతుకు మద్దతు ధర లేక కల్తీ విత్తనాలతో కల్తీ వెలుగులతో సబ్సిడీలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ విత్తనాలను కల్తీ ఎరువులను ప్రభుత్వం అరికట్టాలన్నారు. రైతులు పెట్టుబడులు లేక ఇబ్బందుల్లో ఉన్నారని వెంటనే బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలని కోరారు. మోడీ ప్రభుత్వం ఎస్ కే ఎమ్ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో రైతులకు మేలు చేస్తామని రైతులు గిట్టుబాటు ధరలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం రైతులను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. దేశవ్యాప్తంగా జీఎస్టీల పేరుతో రైతులపై పేద ప్రజలపై వ్యాపార వర్గంపై అదనపు బారం వేస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ప్రభుత్వం వెంటనే ప్రజలకి రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు ఆదినారాయణ, వంక సురేష్, వెంకటేశ్వర్లు, మధు రమేష్, భాస్కర్, నిర్మల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గురు పౌర్ణమి... సాయి మందిరంలో ప్రత్యేక పూజలు

**- అభిషేకాలు, భజనలు,సాయి సంకీర్తనలు**
**- సాయి నామస్మరణతో మార్మోగిన బోనకల్**
**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు, -భక్తులకు మహా అన్నదానం**





**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
గురు పౌర్ణమి మహోత్సవము సందర్భంగా గురువారం స్థానిక సాయి మందిరంలో సమర్థ సద్గురు సాయినాధునికి శ్రీ షిరిడి సాయిబాబా సేవా ట్రస్ట్, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. గురు పౌర్ణమి పురస్కరించుకొని సాయిబాబా మందిరాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. వేకువజాము నుండే ఆలయ అర్చకులు బాబా వారికి అష్టోత్తర శతనామావళి మధ్య పవిత్ర జలాలతో అభిషేకం నిర్వహించారు. విష్ణు సహస్రనామ పారాయణ, అలంకరణ పూజలు, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాల వినియోగం నిర్వహించారు. గణపతికి, దత్తాత్రేయ స్వామికి, బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. మహిళలు భక్తిశ్రద్ధలతో బాబా వారికి సాయి సంకీర్తనలు, భజనలు చేశారు. భక్తులు ఉదయం నుంచి కుటుంబ సమేతంగా వచ్చి బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల సందడితో ఆలయంలో ఆధ్యాత్మికత నెలకొంది. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం రద్దీగా మారింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదానం, తీర్థ ప్రసాదాలను నిర్వహించారు. భక్తులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సాయిబాబా మందిర ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపిగా భాధ్యతలు స్వీకరించిన టి. మహేష్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి గా టి. మహేష్ గురు వారం భాధ్యతలు స్వీకరించా రు. అనంతరం పోలీస్ కమి షనర్ కార్యాలయం లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారిని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు.

## పొన్నేకంటి నాగమ్మ కుటుంబానికి సురేష్ నాయక్, వెంకట్ రవి ఆత్మీయ భరోసా



**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**
గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం నందు ఇటీవల మరణించిన పొన్నేకంటి.నాగమ్మ కుటుంబానికి సురేష్ నాయక్ ఆత్మీయ భరోసా ను పార్టీలకు అతీతంగా అందజేస్తుండడంతో చనిపోయిన కుటుంబానికి భరోసాగా ఉండడమే గాక అండగా ఉంటున్నాయి.పొన్నేకంటి.నాగమ్మ కుటుంబానికి ఐదు వేల రూపాయలు సహాయం అందించి, మనోధైర్యాన్ని కల్పించి ఎల్ల వేళలు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి.రవి,ఎ ెంపటి.వెంకన్న,కళ్లెం.శేష్ రెడ్డి, సురేందర్ రెడ్డి,కిరణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధి లో కమర్షియల్ ఇండ్లకు ఇంటి పన్ను పెంపు

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**
ఏద్దులపురం మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చిన గ్రామాలలో గతంలో విధించి ఉన్న పనులు వసూలు చేయబడినవి మున్సిపల్ ఎక్ట్ ను అనుసరించి ప్రస్తుతం ఇంటి యొక్క మూల విలువ పైన ఇంటి పన్ను ముదింపు చేయుటకు నిర్ణయించింది. గ్రామపంచాయతీలో గతంలో ఉన్న పనులు ఇంటి మూలధనం పైన రెసిడెన్షియల్ లకు 0.12% కమర్షియల్ లకు 0.16%, ప్రస్తుతం ఇంటి మూలధనం విలువ పైన ఇంటి పన్ను రెసిడెన్షియల్ ఇండ్లకు 0.12% (గతంలో పంచాయతీ లలో వున్న పర్సంటేజ్ ని యదవిధంగా మార్పు లేకుండా కొనసాగించనైనది) మున్సిపల్ పరిధిలో ఇంటి పన్ను, కమర్షియల్ ఇండ్లకు 0.25% మున్సిపల్ లో పెంచింది, ఖాళీ ప్లాట్లకు 0.05% నిర్ధారణ చేసే ప్రొసీడింగ్స్ నెంబర్/ %ూ%1/75/2025, తేదీ 09/07/205 ద్వారా జిల్లా కలెక్టర్ ఖమ్మం గెజిటెడ్ ప్రకటన విడుదల చేసియున్నారు,కావున ఇట్టి అంశము ప్రజలకు తెలియజేయగలరని విజ్ఞప్తి.




## తమ అన్న ఆక్రమించిన తమ భూమిని తమకు ఇప్పించండి

**-తహసీల్దార్ ఆఫీస్ ముందు నిరసన కు దిగిన పద్మ**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



తమ అన్న ఆక్రమించిన తమ భూమిని తమకు తిరిగి ఇప్పించాలని కోరుతూ గత రెండు రోజుల నుండి స్థానిక తహసిల్దార్ ఆఫీస్ ఎదురుగా అంబడిపూడి పద్మ అలియస్ నిట్ట పద్మ అనే మహిళ నిరసన దిగింది. ఆమె తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని జాస్తి పల్లి రెవెన్యూ పరిధిలో 184 సర్వే నెంబర్ లో 15 ఎకరాల భూమిని పండితాపురం గ్రామానికి చెందిన తమ తండ్రి అయిన తెలంగాణ రజాకార్ల పోరాట యోధుడు సిపిఎం సీనియర్ నేత స్వర్గీయ అంబడిపుడి సత్యం ఆయన కూతుర్లమైన తమ ముగ్గురికి రాయించాడని తెలిపారు. కానీ ఆ భూమి తమకు దక్కకుండా అక్రమంగా తమ అన్న అంబడిపుడి శ్రీను అతని కుమారుడు సందీప్ కబ్జా చేశారని అందులో కొంత అమ్ముకున్నారని మరికొంత భూమిని అనుభవిస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడంతో తహసిల్దార్ ఆఫీస్ ముందు నిరసన దిగినట్లు తెలిపారు. గురువారం స్పందించిన తహసిల్దార్ సుధాకర్ ఆమెను ఆఫీస్ కి పిలిపించి మాట్లాడారు. 40 ఏళ్ల క్రితం జరిగిన భూమి విషయం అని లోతుగా పరిశీలించి విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు కానీ తమకు తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ నిరసనను కొనసాగిస్తానని పద్మ తెలిపారు.

# పత్తి కొనుగోలుకు పీడీపీఎస్ విధానం వద్దు

**-పత్తి కొనుగోలుకు పీడీపీఎస్ విధానం వద్దు,-రైతుల పత్తీ. సీసీఐ ద్వారా నే కోనుగోలు చేయాలి.. -తెలంగాణ రైతు సంఘం**

**సింగరేణి(కారేపల్లి జూలై 10 )**
కేంద్ర ప్రభుత్వం పత్తి కోనుగోలుకు ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం ( పీడీపీఎస్) విధానం ప్రవేశపెట్టాలని చూస్తుందని దానిని విరమించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం కారేపల్లి మండలం పాటిమీదగుంపు, బాజుమల్లాయిగూడెం గ్రామాలలో పత్తి పంట పరిశీలన చేశారు. రైతుల నుంచి కౌలు రేట్లు, వివిధ పంటల సాగు పరిస్థితి, మిర్చి సాగు విస్తీర్ణం పై రైతుల తో మాట్లాడారు. ఈ సందర్భంగా బంతు రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తిని కొనుగోలు చేస్తుందన్నారు. కేంద్రం ప్రభుత్వం బాధ్యతల నుంచి తప్పించుకోవటానికి పీడీపీఎస్ విధానాన్ని తీసుకవస్తుందన్నారు. దీనికి రాష్ట్రం ప్రభుత్వం అంగీకరించిందన్నారు. ఎంఎస్పి విధానంలో కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల నుంచి ప్రభుత్వరంగ సంస్థల ద్వారా పంటలు కొనుగోలు చేస్తుందన్నారు పీడీపీఎస్ విధానంలో రైతు తన పత్తి పంటను బహిరంగ మార్కెట్లో విక్రయించాల్సి ఉంటుందని, పత్తి మార్కెట్ ధర కన్నా ఎంఎస్పీ ఎంత తక్కువ ఉంటే ఆ వ్యత్యాస మొత్తాన్ని నేరుగా డిబిటి (డ్కెరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) పద్ధతుల్లో రైతు ఖాతాల్లో జమ చేస్తారన్నారు. ప్రభుత్వం రైతు దగ్గర పంటను కొనకుండా మార్కెట్లో రైతు నష్టపోయిన మొత్తాన్ని సర్దుబాటు చేయటానికి నూతన పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ కొత్తపద్దతి ఆచరణ సాధ్యం కాదన్నారు. గత వానాకాలం సీజన్లో 44 లక్షల ఎకరాల్లో 20 లక్షల మంది పైగా రైతులు పత్తి పంట సాగు చేశారని, ఇంత మంది రైతులకు బహిరంగ మార్కెట్లో విక్రయించిన తర్వాత వ్యత్యాసం ధర నగదు బదిలీ చేయడం సాధ్యం కాదన్నారు. మధ్యప్రదేశ్ లో 2016-17 లోనే 8 ప్రధాన పంటలకు పీడీపీఎస్ విధానాన్ని అమలు చేసి రైతులకు వ్యత్యాసాలు



నిర్ధారించడంలో లోపాలు, వ్యత్యాసపు ధర చెల్లింపులు జ్యాపం, మార్కెట్ ధరలు తేడాలు నిజమైన రైతులకు కాకుండా దళారులకు చెల్లింపులు వంటివి చోటు చేసుకున్నాయన్నారు. దీంతో మధ్యప్రదేశ్లో పీడీపీఎస్ ను మరుసటి ఏడాదే నిలిపివే శారన్నారు. విఫలమైన పథకాన్ని తెలంగాణలో అమలుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సన్నద్ధం అవుతున్నాయన్నారు. పీడీపీఎస్ పథకం పత్తిరైతలను నాశనం చేస్తుందని, దళారులు బాగుపడతారన్నారు .పీడీపీఎస్ విధానానికి స్వస్తి ఫలకాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు కుందనపల్లి నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు,బాదావత్ శ్రీను, మన్నెం బ్రహ్మయ్య, వడ్లమూడి మధు, యనమద్ది రామకఅష్ణ, మహిళా రైతులు పాల్గొన్నారు.

# ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఏర్పాటుతో ప్రోత్సాహకాలు

**- మండలంలో పర్యటించిన**

**జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

ఉద్యాన పంటల సాగు లాభదాయకంగా ఉంటాయని రైతులు ఉద్యాన పంటల కు మొగ్గు చూపాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎంవి మధుసూదన్ అన్నారు. పెనుబల్లి మండలం గంగదేవిపాడు, అగ్రహారం గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. గంగదేవి పాడులో సాగుచేస్తున్న కూరగాయలు, పండ్లు, ఆయిల్ పామ్ తోటలు పరిశీలించారు. సంప్రదాయ పంటలు కాకుండా వైవిధ్య మున్న పంటలు సాగుచేస్తూ లాభాలు గడుస్తున్న రైతులను అభినందించారు. కూరగాయల సాగులో చేపట్టవలసిన చర్యలను ప్రభుత్వం అందించే రాయితీలను రైతులకు వివరించారు. రైతులు సంఘటితంగా ఉండి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఏర్పాటు చేసుకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రోత్సాహకాలు కల్పిస్తారని తెలిపారు. అనంతరం అగ్రహారం లో చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ లో పాల్గొని రైతులు లాభదాయకమైన ఆయిల్ పంట సాగు చేపట్టాలని సూచించారు. మొక్కల పెంపకం, డ్రిప్ పరికరాలను ప్రభుత్వం రాయితీ పై సరఫరా చేస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి నగేష్, ఆయిల్ ఫెడ్ డిఎం శంకర్, ఫీల్డ్ ఆఫీసర్ నాగలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు కు చెందిన ఎర్ర కల్పనకు రూ. 21,500 విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు అయింది. బాధితురాలు అనారోగ్య ఖర్చుల నిమిత్తం సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సహకారంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు ద్వారా లభించింది. దీనిని స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ నేత దండి రంగారావు నివాసంలో గురువారం లబ్ధిదారురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యులు వెంపటి సురేందర్, 28వ డివిజన్ కార్యదర్శి లగిశెట్టి రమేష్, 29వ డివిజన్ కార్యదర్శి వెంపటి రాము, 31 డివిజన్ కార్యదర్శి బియ్యాల రాజు, ఏఐవైఎఫ్ 29వ డివిజన్ కార్యదర్శి మిర్యాల నరుణ్ తేజ్, 30వ డివిజన్ అధ్యక్షుడు ద్రైద జేమ్స్, ఆయా డివిజన్లో నాయకులు అక్కినపల్లి కర్ణ చారి, కోట శ్రీనివాస్ రెడ్డి , బూరెల రాము, రంజిత్ ,చింతల ఉదయ్, మహిళా సమాఖ్య నాయకులు బుద్ధి అలివేలు , తమనబోయిన మంజుల తదితరులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించిన డాక్టర్ మట్టా

**- గ్యాస్ వినియోగం పై అవగాహనా కార్యక్రమం లో**

**పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్ .**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి మండల పరిధిలోని మీన్స్ఇంజనీరింగ్ కాలేజీ లో గురువారం నాడు శ్రీ వెంకటేశ్వర ఇండియన్ గ్యాస్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో గ్యాస్ వినియోగం పై అవగాహనా కార్యక్రమం ను నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా కళాశాల లో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలిచిన విద్యార్థులకు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా స్టూడెంట్స్ కు బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమం లో మీన్స్ కాలేజీ ప్రిన్సిపాల్, వెంకటేశ్వర గ్యాస్ అధినేత సత్యనారాయణ, కోటగిరి సుధాకర్, గుండు ఉమా, కాలేజీ లెక్చరర్స్, కాలేజీ స్టూడెంట్స్,సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కోట మైసమ్మ హుండీ లెక్కింపు!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

దేవాదాయ ధర్మాదాయ శాఖ ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామం శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానం. సదరు దేవాలయం యొక్క హుండీలను శ్రీ. యం.అనిల్ కుమార్ గారు పరిశీలకులు దేవాదాయశాఖ ఖమ్మం విభాగము గారి పర్యవేక్షణ లో తేద10/07/25 న కార్యనిర్వాహణ అధికారి శ్రీనల్లమోతు శేషయ్యగారు, సమక్షంలో విప్పుట జరిగినది. సదరు హుండీలను విప్పగా రూ: 30935/ అక్షరాల ముప్పై వేల తొమ్మిది వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే వచ్చినవి ఈ కార్యక్రమంలో , బాచిమంచి. పుల్లయ్య శర్మఅర్చకులు , శ్రీ బి.వర ప్రసాద్ జునీయర్ అసిస్టెంట్ సిబ్బంది, భక్తులు తోటకూర. సత్యమయ్యగారు యం .శ్రీనివాసరావుగారు, మోహనరావు గారు గ్రామ పెద్దలుతదితరులు పాల్గొన్నారు

# ఆ బాబా కృప ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలపై ఉండాలి

**- ఎమ్మెల్యే మట్టా దంపతులు., - కన్నుల పండుగగా గురు పౌర్ణమి సంబరాలు.**

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

గురువారం నాడు గురుపౌర్ణమి పండుగ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు స్థానిక జె.వి.ఆర్ పార్క్ ఎదుట గల సాయిబాబా గుడిలో మరియు కొత్తూరు గ్రామంలో గల సాయిబాబా గుడిలో భక్తులు తో కలిసి పూజా కార్యక్రమం లో పాల్గొని , అన్నప్రసాద కా ర్యక్రమం ను ప్రారంభిం చినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు మాట్లా డుతూ సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరికి కష్టసుఖాలలో ఆ సాయిబాబా దీవెనలు ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని కోరుకుంటున్నాము అని సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు గురుపౌర్ణమి పండుగ శుభాకాంక్షలు తెలియ జేసినారు. ఈ కార్యక్రమం లో సాయి బాబా గుడి ఆలయ కమిటీ,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ,భక్తులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ.....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండలం లోని నాయకన్ గూడెం గ్రామంలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక చందన పాఠశాలలో 8 9 10వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా అధికారి బూర్లే వేలాద్రి నరసింహ రావు మాట్లాడుతూ సమాజంలోని వివిధ వర్గాల పేద ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ముందంజలో ఉందని పేర్కొన్నారు. నాయకన్ గూ డెం వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు కారం శెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు అందించడం ద్వారా వారి చదువులకు ఆటంకం కలగకుండా వాసవి క్లబ్ చేస్తున్నటువంటి సేవలు అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు కారం శెట్టి మోహన్ రావు చందన పాఠశాల ప్రిన్సిపల్ నాగార్జున అధిక సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏన్కూర్ రైతు వేదికలో నానో ఎరువులపై అవగాహన సదస్సు



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**

ఏన్కూర్ రైతు వేదికలో గురువారం వ్యవసాయ శాఖ, ఇఫ్కో కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో నానో ఎరువులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు హాజరై, నానో ఎరువుల ప్రాముఖ్యతను రైతులకు వివరించినారు. నానో ఎరువుల వినియోగం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరుచుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఇఫ్కో సేల్స్ ఆఫీసర్ ఎం.నాగార్జున్ మాట్లాడుతూ, నానో యూరియా ప్లస్, నానో డీఏపీ వినియోగం ద్వారా సంప్రదాయ ఎరువులపై ఆధారపడే అవసరాన్ని తగ్గించుకొని,దిగుబడి పెంపుతో పాటు భూసారం పరిరక్షించుకోవచ్చని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఇఫ్కో డెవలప్మెంట్ ఆఫీసర్ వై. మహేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు బాలకృష్ణ, శ్రీకాంత్, లహరి, నవ్య, భవ్య, డీలర్లు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆగస్టు మొదటి వారం నాటికి కోడిగుడ్ల సరఫరా టెండర్ ఫైనల్ చేయాలి.....

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
**-నిబంధనల ప్రకారం కోడిగుడ్ల టెండర్ నోటిఫికేషన్ జారీ చేయాలి, -విద్యా సంస్థలకు కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ, శిథిలావస్థలో ఉన్న భవనాల మార్పు, కామన్ డైట్ మెనూ అమలు, తదితర అంశాలపై సమీక్షించిన అదనపు కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన కోడిగుడ్ల సరఫరా టెండర్ ను ఆగస్టు మొదటి వారం నాటికి ఫైనల్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి గురువారం జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాల్లో కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ, శిథిలావస్థలో ఉన్న భవనాల మార్పు, కామన్ డైట్ మెనూ అమలు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మినహాయించి మిగిలిన సంక్షేమ హాస్టల్, కేజీబీవీ, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర విద్యా సంస్థలకు జిల్లా స్థాయిలోనే అవసరమైన కోడిగుడ్లు కొనుగోలు చేసేందుకు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కొనుగోలు కమిటీకి అధికారాలు అప్పజెప్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు.జిల్లా కొనుగోలు కమిటీలో విద్యాశాఖ అధికారి, ఎస్సీ అభివృద్ధి అధికారి, బీసీ సంక్షేమ అధికారి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, గిరిజన సంక్షేమ అధికారి, రెసిడెన్షియల్ విద్యా సంస్థల జిల్లా కో-ఆర్డినేటర్లు, పశుసంవర్ధక శాఖ అధికారి, ఆగ్ మార్క్ అధికారులు సభ్యులుగా ఉంటాం`ని అన్నారు.ఆగస్టు మొదటి వారం వరకు జిల్లాలో మధ్యాహ్నం భోజనం మినహాయించి మిగిలిన రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన గుడ్లను స్థానికంగా సరఫరా చేసేందుకు టెండర్లను ఫైనల్ చేయాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలు, కేజీబీవీలు, ఇతర విద్యా సంస్థలకు సరఫరా చేసే విధంగా టెండర్ ప్రక్రియ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నూతన టెండర్లు ఫైనల్ అయ్యే వరకు ప్రస్తుత సరఫరా ప్రక్రియ బ్రేక్ కాకుండా చూసుకోవాలని అన్నారు. జిల్లాలో శిథిలావస్థ భవనాలలో ఉన్న హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలను త్వరగా షిఫ్ట్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. హాస్టల్స్ లో కామన్ డైట్ మెనూ అమలు జరిగేలా చూడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ ను సంబంధిత అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. ప్రతి బుధవారం జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేస్తూ నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలోని పాఠశాలల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన క్యాంపులు చేపట్టాలని అన్నారు. పిల్లలకు సేవింగ్స్ ఖాతా, డబ్బులు ఎలా జమ చేసుకోవాలి, ఆర్థిక అంశాల గురించి వివరించాలని అన్నారు. జిల్లాలో 6వ తరగతి విద్యార్థులందరికీ బ్యాంకు ఖాతాలు ప్రారంభించి, దానిని ఎలా వినియోగించాలో అవగాహన కల్పించాలని అన్నారు. షెడ్యూల్ తయారు చేసుకుని ఏ పాఠశాలలో ఎప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో రిపోర్ట్ అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ అభివృద్ధి అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, సి.ఎం.ఓ. రాజశేఖర్, ఇంచార్జీ బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు నేరాలు చేసిన దొంగ అరెస్ట్




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం, రేవతి సెంటర్ కు చెందిన దొన్ వాన్ ప్రేమ్ కుమార్ అను పాత నేరస్తున్ని అరెస్ట్ చేసిన ఖమ్మం 2 వ టౌన్ పోలీసులు. అట్టి వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ళల్లో పలు దొంగతనాలు చేస్తూ, అనేక సార్లు జైలు కు వెళ్ళి వచ్చాడు. తిరిగి ఈ సంవత్సరం కూడా ఖమ్మం 2 వ టౌన్ పరిధిలో జనవరి నెలలో మామిళ్ళగూడెం, వెంకటేశ్వర స్వామి గుడిలో కొంత నగదు, ఖమ్మం ద్వారకా నగర్ లో ఒక ఇంట్లో రాత్రి పూట దొంగ తనం చేసి బంగారు వస్తువులు దొంగిలించాడు. తర్వాత ఏప్రిల్ నెలలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం వద్ద ఒక వ్యక్తి నడిచి వెళ్తుండగా అతని వద్ద గల రెండు బంగారు ఉంగరాలను దొంగిలించాడు. యింకా ఫెబ్రవరి లో ఖానాపురం హవేలీ పరిధి లో వరదయ్య నగర్ లో ఒక అపార్ట్ మెంట్ లో బంగారు వస్తువులను దొంగిలించాడు. అట్టి వ్యక్తి ని నిన్న అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించనైనది.

**అట్టి వ్యక్తి పాల్పడిన నేరాల వివరాలు.**

1.Cr.No. 283/2025, U/s. 305(a), 331(4) BNS of PS:Kmm II Town, 2.Cr.No. 44/2025, U/s. 305(a), 331(4) BNS of PS:Kmm II Town, 3.Cr.No. 197/2025, U/s. 303(2) BNS of PS:Kmm II Town, 4.Cr.No. 119/2025, U/s. 305(a), 331(4) BNS of PS:Khanapuram Haveli.

**స్వాధీనం చేసుకున్న బంగారు వస్తువుల వివరాలు**

1.ఒక స్వాతి హారం బరువు సుమారు 40 గ్రాములు,2.రెండు బంగారు ఉంగరాలు బరువు సుమారు 15 గ్రాములు, 3.ఒక బంగారు హారం బరువు సుమారు 100 గ్రాములు, మొత్తం స్వాధీనం చేసుకున్న బంగారం 155 గ్రాములు (పదిహేను న్నర తులాలు) వాటి మొత్తం ధర సుమారుగా రు.7,50,000/- ఉండును.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

**-పకడ్బందీగా సంస్థాగత నియామకాలు**
**-యువకులకూ ప్రాధాన్యత కల్పిస్తాం**
**-సిడబ్ల్యూసి ఆహ్వానితులు చల్లా వంశీ చంద్ రెడ్డి**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందని అందరికీ సమన్యాయమే కాంగ్రెస్ ప్రధాన సిద్ధాంతమని సిడబ్ల్యూసి శాశ్వత ఆహ్వానితులు, మాజీ ఏఐసీసీ కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు ప్రతి పోలింగ్ బూత్ లో కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. పోలింగ్ స్థాయిలో పోలింగ్ బూత్ కమిటీ, గ్రామ శాఖ, మండల శాఖ,జిల్లా శాఖ అన్ని స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేసుకొని ఈ కమిటీలను బలోపేతం చేయబోతున్నామని అన్నారు. అందుకు గాను 2025 సంవత్సరాన్ని సంస్థాగత సంవత్సరంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. దానిలో భాగంగా గుజరాత్ ను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోని పూర్తి చేయడం జరిగింది అని అన్నారు .ప్రతి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నియామకం కోసం స్వయంగా రాహుల్ గాంధీ గుజరాత్ వెళ్లి ప్రతి జిల్లాకు ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి స్థాయి వాళ్లను కూడా ప్రతి జిల్లాకి ఒకరని పంపించి అక్కడ ఉన్నటువంటి కార్యకర్తలతోటి నాయకులతోటి ప్రతి ఒక్కరితో మాట్లాడి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను నియమించడం జరిగింది అని అన్నారు. నాతోపాటు ఇంకా 9 మందిని ప్రతి ఒక్కరిని ఒక్కొక్క ఉమ్మడి జిల్లాకు వ్యవహారాలను చూడడానికి మండల కమిటీలు మండల అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ కమిటీలను ఆ నియామకాలని పర్యవేక్షించడానికి తనను కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాకి ఇన్చార్జిగా నన్ను పంపించడం జరిగిందని అన్నారు. వివిధ కార్పోరేషన్లు వివిధ గవర్నమెంట్ డైరెక్టర్లు మెంబర్లకు సంబంధించినటువంటి నియామకాలు రాష్ట్ర స్థాయిలో పూర్తి చేయడానికి ఈ జిల్లా నుంచి ప్రతిపాదనలు 12వ తారీకు వరకుపిసిసి అధ్యక్షులకు పంపించాలని తెలిపారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ముఖ్యమైన నాయకులతో చర్చించి కాంగ్రెస్ పార్టీ కోసం ఎవరైతే కష్టపడి పనిచేస్తున్నారు. మొన్న జరిగినటువంటి శాసనసభ ఎన్నికల్లో మొన్న జరిగినటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరెవరు ఎంత ప్రభావం చూపించగలిగినారు ఎవరు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ఉపయోగపడ్డారు కాంగ్రెస్ పార్టీకి ఎప్పటినుంచి సేవ చేస్తున్నారు అనేది చర్చించి ప్రతి నియోజకవర్గం నుండి రెండు పేర్లకు తగ్గకుండా ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని అన్నారు. మండల,జిల్లా స్థాయి కమిటీలకు సంబంధించి 15వ తారీకు లోపు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇవాళ అధికారంలో ఉందంటే దానికి ముఖ్య కారణం ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు,కార్యకర్త కష్టమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వల్ల కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉందనీ, మరి ముఖ్యంగా గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని గ్రామస్థాయిలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పెట్టినటువంటి కష్టాలను ఓర్చుకొని దేనికి అదరకుండా బెదరకుండా కష్టపడి గ్రామస్థాయి కార్యకర్తల వల్ల కాంగ్రెస్ పార్టీలో అధికార%శీ% లో ఉందని వారిని గౌరవించుకునే బాధ్యత ఉందని అన్నారు. అంతేకాకుండా జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కాంగ్రెస్ కమిటీ, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏవైతే ఉన్నాయో వాటిని పూర్తిగా సమీక్షించి నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీలను ప్రతిపాదించబోతున్నామని అన్నారు. ఈ కమిటీ అధ్యక్షులకు సంబంధించి జిల్లా కమిటీ అధ్యక్షులకు కనీసం



ఐదు సంవత్సరాలు పార్టీలో కష్ట పని చేసిన వారై ఉండాలని, మండల కమిటీ అధ్యక్షులకు కనీసం మూడు సంవత్సరాలు పార్టీలో విధేయతగా ఉండాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన వారినీ 50 శాతానికి తగ్గకుండా అందరికీ సమన్యాయం చేయబోతున్నామని అన్నారు. ప్రజాస్వామ్యంలో యువత ఎంతో కీలకమని ఆనాడే రాజీవ్ గాంధీ 21 ఏళ్ల ఉన్న వయోజన ఓటు హక్కును 18 సంవత్సరాలకు మార్చిన ఘనత కాంగ్రెస్కు ఉందని నేడు అదే సిద్ధాంతాన్ని ఫాలో అవుతున్నామని అన్నారు సంస్థ గత బలోపేతంలో యువతకూ తగు ప్రాధాన్యత ఇవ్వబోతున్నట్లు తెలిపారు. 12వ తారీకు వరకు జిల్లాలోనే ఉంటానని ఎవరైనా తనని కలవడానికి వీలుగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయ తలుపులు ఎప్పుడు తెరిచి ఉంటాయని తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నాయకుడు సంస్థాగత బలోపే దానికి కృషి చేయాలని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మహబూబాబాద్ ఇంచార్జి పోట్ల నాగేశ్వరరావు, ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గ ఇంచార్జి చక్కిలం రాజేశ్వరరావు, వైరా, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి దైదా రవీందర్,అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి పెసర మహిపాల్ రెడ్డి,సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీమతి మట్టా రాగమయి,ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, టి పి సి సి ప్రధాన కార్యదర్శులు కట్ల రంగారావు,మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, టి పి సి సి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్,జెర్రిపోతుల అంజనీ కుమార్,కార్పొరేటర్ మహ్మద్ రఫీదాబేగం ముస్తఫా తదితర నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన అదనపు కలెక్టర్ విద్యాచందన

**-వినోభ నగర్ గ్రామ రైతు పొలంలో మునగ మొక్కలు నాటిన డిఆర్డిఒ, -సూరారం,కొత్తూరు గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాల సందర్శన**

**-పలు గ్రామాల నర్సరీల్లోని మొక్కల పరిశీలన**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**
జూలూరుపాడు మండల పరిధిలోని గ్రామాల్లో గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం విద్యా చందన విస్తృతంగా పర్యటించారు.డిఆర్డిఒ విద్యాచందన మండలంలోని వినోబా నగర్ గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉద్యానవన శాఖ ద్వారా గ్రామానికి చెందిన చిలుకూరు కృష్ణయ్య అనే రైతుకు చెందిన వ్యవసాయ భూమిలో మునగ ప్లాంటేషన్ ను సందర్శించి,మునగ సాగు కొరకు సిద్ధం చేసిన భూమిలో మునగ మొక్కలు నాటారు. అనంతరం సూరారం, కొత్తూరు గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను సందర్శించారు. అనంతరం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా జూలూరుపాడు, వెంగన్నపాలెం, పాపకొల్లు, బోజ్యా తండా గ్రామాల్లో నిర్వహిస్తున్న నర్సరీలను పరిశీలించారు. నర్సిరి లో పనిచేస్తున్న వన



సేవకుల బృందాన్ని అభినందిస్తూ నర్సరీ లో ఖాళీగా ఉన్న బ్యాగుల్లో చింత, తాటి, ఈత, సుబాబుల్ విత్తనాలతో నింపాలని సూచించారు. నర్సరీల్లో మొక్కల పెంపకం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ విద్యా చందన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్లాంటేషన్ మేనేజర్ రాజు,ఎంపీడీవో డి కరుణాకర్ రెడ్డి,ఎంపీఓ తులసీరామ్,ఏపీవో రవికుమార్,ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో చండీ హెూమం....

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో గురువారం పౌర్ణమి నీ పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో చండీ హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఊటుకూరు సత్యనారాయణ శర్మ చండీ హెూమం ప్రాముఖ్యతను వివరించారు. చండీ హెూమం అనేది ఒక పవిత్రమైన యాగం అని, దుర్గామాత స్వరూపమే చండీ దేవి అని, ఆమెను స్తుతిస్తూ దుర్గా సప్తశతి పారాయణం చేస్తూ ఆరాధిస్తారన్నారు. హెూమంలో వివిధ రకాల ద్రవ్యాలను అగ్నిలో సమర్పిస్తారని తెలిపారు. ఈ హెూమం చేయడం వల్ల లోక శాంతి తో పాటు గ్రహ అనుకూలత, భయాలు, శత్రువులను జయించడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ



పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జబ్బూరు రమేష్- శిరీష దంపతులు పాల్గొని హెూమగుండంలో సమిధుల సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణ ప్రతి సోమవారం అన్న ప్రసాద వితరణ, ప్రతినెల మాస శివరాత్రి రోజు శివపార్వతుల కళ్యాణం ప్రతి పౌర్ణమి రోజు చండీ హెూమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన భక్తులు ముందుగా వారి వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఆలయ పూజ కార్యక్రమాల వివరాలను తెలుసుకునుటకు ఆలయ సిబ్బంది 9959108107 సంప్రదించాలన్నారు.

# మందిరంలో అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించిన ఐదోవార్డ్ మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత





**వైరా సూర్య మేజర్ న్యూస్:-**
వైరా శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి పురస్కరించుకొని మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి నిర్వహించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మహిళ కౌంటర్లో అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఐదవ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత ప్రారంభించారు అన్న ప్రసాద కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు మహిళా భక్తులు సాయిబాబా ఉత్సవ విగ్రహానికి ఉదయం 6 గంటల నుండి పాలాభిషేకం నిర్వహించారు మందిరంలో కమిటీ సభ్యులు నిర్వహించిన లడ్డు వేలం పాటలో మిట్టపెల్లి శ్రీమన్నారాయణ పద్మావతి దంపతులు పాల్గొని 5216 రూపాయలకు అందుకున్నారు అనంతరం శ్రీమన్నారాయణ దంపతులను తహసిల్దార్ వి శ్రీనివాసరావును కమిటీ నిర్వాహకులు మాల దీక్ష స్వాములు వారిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 30వ తారీకు ఆషాఢ శుద్ధ పంచమి పదో తారీకు గురువారం ఆషాఢశుద్ధ పౌర్ణమి వరకు బాబా వారికి ఆవు పెరుగు ఆవు నెయ్యి తేనె పంచదార కొబ్బరి నీళ్లు పండ్ల రసాలతో పసుపు కుంకుమ సుగంధ ద్రవ్యములతో బాబా వారికి అభిషేకం నిర్వహించామని తెలిపారు గురు పౌర్ణమి నాడు మహా అన్నప్రసాద కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి బాబా వారి కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు శుక్రవారం రోజున స్వామివారికి 108 కలశాలతో విగ్రహ నయన ము అభిషేకం ఉంటాయని తెలిపారు అనంతరం 11 రోజులు మాలాధారణ ధరించిన భక్తులు దీక్ష విసర్జన కార్యక్రమం ఉంటుందని తెలిపారు అన్నదాన కార్యక్రమానికి విరిగా విరాళాలు సహాయ సహకారాలు అందించిన భక్తులకు ఆ స్వామివారి కృపకు పాత్రులు అయ్యారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మందిర కమిటీ కోశాధికారి లగడపాటి బోస్ మందిర కమిటీ సభ్యులు మాది నేని దుర్గాప్రసాద్ తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి మిద్దె సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల వ్యాప్తంగా గురువారం గురుపౌర్ణమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాపురం, ఎర్రగుంట గ్రామాల్లోని శిరిడి సాయిబాబా మందిరాలు, మండల కేంద్రంలోని సత్యసాయిబాబా గురు పీఠం వద్ద బాబా వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు చేశారు. ములకలపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో కొలువై ఉన్న అచ్చుల గురు పీఠం వద్ద జరిగే గురు పౌర్ణమి వేడుకలకు అన్నపురెడ్డిపల్లి శ్రీ బాలాజీ సత్సంగ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని వీక్షించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# శ్రీ హరి హర క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇల్లందు పట్టణంలోని జెకె కాలనీలో గల శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం నాడు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం ఆయనకు తీర్థప్రసాదాలను అందించారు. పూజల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, ప్రత్యేకంగా శ్రీ హరి హర క్షేత్రం అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. దేవాలయం అభివృద్ధి కోసం కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు కందె రమేష్, పల్లెర్ల చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు లను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది: ఆర్జేసి కృష్ణ





**ఖమ్మం (సూర్య బ్యూరో):** మున్నూరు కాపు లను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు .సంఘం 27వ డివిజన్ నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం శ్రీనివాస నగర్ లో జరిగింది.ఈ సమావేశానికి కృష్ణ అతిథి గా హాజరై మాట్లాడారు. జనాభాలో సింహ భాగం ఉన్న మున్నూరు కాపు లకు రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని కోరారు.లేని యెడల తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని అన్నారు.మరో సీనియర్ నాయకులు కొత్తా సీతారాములు మాట్లాడుతూ మున్నూరు కాపు లకు సముచిత స్థానం కల్పించిన వారికే తమ మద్దతు ఉంటుందని అన్నారు.ఈ దిశగా వారు ఐక్యం గా ముందుకు సాగబోతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మెంతుల శ్రీశైలం,మలిశెట్టి వెంకటేశ్వర్లు,కనకం జనార్ధన్,యర్రా అప్పారావు,తోట వీరభద్రం , మాటేటి రవి,డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మూగల శ్రీనివాస్, వాకా నవీన్, కోశాధికారి బండారు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు....

# బండారు శరాబండి రాజు కన్నుమూత



వైరా సూర్య మేజర్ న్యూస్::-
వైరా కు చెందిన మాజీ శాసనసభ్యులు బండారు ప్రసాద్ రావు తమ్ముడు బండారు శరాబంది రాజు బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించారురాజువద్దెర జాతి జాతిని ఎస్టీ సాధన కోసం 1983 నుండి పని చేసినారు. ఏరుకలా యానాది లంబాడి వద్దేర ను డీనోటిఫైగా గుర్తించిన ప్రభుత్వం, తరువాత కాలంలో లంబాడీ వారినే మాత్రమే ఆర్డినెన్స్ తో %ూ% గా ప్రభుత్వం. వద్దెర లను బీసి -ఏ గా గుర్తించింది 1978 లో కాంగ్రెసు ప్రభుత్వం బండారు ప్రసాదరావు వారి అన్న గెలుపులో ప్రముఖ పాత్ర వహించారు తరువాత లో కాంగ్రెస్ నుంచి మధిర ఎమ్మెల్యేగా గెలిచారు గా నుండి పోటీగా తమ్ముడికి టికెట్ ఇప్పించారు. ఓటమి తరువాత నామినేటెడ్ పోస్ట్ హస్తకళల చైర్మన్ పదవి ఇప్పించగలిగారు, రాజశేఖరరెడ్డి ని ఒప్పించి కులం ను ఏకతాటి పైనడిపించి 25 ముంది కాంగ్రెస్ ఎంపీలతో 1999 లో వద్దెరలను ఎస్టిల్ లో కలపాలని సుముఖత తో ఉన్నట్టు లెటర్ వ్రాయించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా అప్పటి నాయకుడు పర్వతనేని ఉపేంద్ర సహకారంతో ప్రధాని శ్రీ పీవి నరసింహరావు అపాయింట్మెంట్ తీసుకోవడంలో వారికి వివరించడంలో సఫలీకృతం అయ్యారు. కాంగ్రేసు ప్రభుత్వం 2023 లో అధికారం రావటానికి కృషిచేశారు.

వారి చిరకాల కోరిక కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావాలని బట్టి విక్రమార్క చిన్న నాటి నుండి అన్నగా తోడుగా ఉన్న వ్యక్తిత్వం మరియు మల్లు కవిగారితో సన్నిహిత సంబంధాలు, కొనిజేటి రోశయ్య అనుచరుడు గా గుర్తింపు, అటు ఆంధ్ర లో చంద్రబాబుతో సన్నిహిత సంబంధాలు కోనసాగిస్తు కులాన్ని ఏకతాటి నడపగలిగారు. శోకసంద్రంలో కుల సభ్యులు మరియు అభిమానులు. శోకసంద్రంలో కుటుంబ సభ్యులు బండారు అనీల్ సాయిరాజ్, నరేష్ కుమార్, శివనాగు. రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘం సంఘాల నాయకులు ఘన నివాళులర్పించారు.

# పేదలకు ఆపదలో అండగా సీఎం సహాయనిధి

## - అంబటి వెంకటేశ్వరరావు



చింతకాని సూర్య మేజర్ న్యూస్:-
మండల పరిధిలోని మ త్యేపల్లి గ్రామంలోని మ ధిర నియోజకవర్గ శాసన సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చే సిఫార్సు చేయబడిన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. మత్యేపల్లి గ్రామానికి చెందిన...నర్సంశెట్టి పద్మావతి 60,000 కాలంగి సైదులు 37,500నాగంటి కళ్యాణి 35,500 చిర్రా అచ్చమ్మ 27,500ఎరుకల ప్రమీల 27,000బొల్లి కొండ అనసూర్య 26,500పగడాల వీరబాబు 18,000వంగ వెంకటలక్ష్మి 15,000 తదితరులకు మండల నాయకులతో కలిసి అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అనారోగ్యంతో కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం భరోసా ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో... చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు గారు చింతకాని మండలం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బందెల నాగార్జున్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచం కోటేశ్వరరావు గారు మండల ఉపాధ్యక్షుడు బొల్లకొండ రామారావు సొసైటీ డైరెక్టర్ వలమల రామారావుయూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గోద ప్రసాద్ నర్సంశెట్టి శ్రీనివాసరావు బండి ఉపేందర్ గోద వెంకన్న సంకెళ్ల పాపారావుబొల్లి కొండ మధు అనుగోజు బ్రహ్మాచారిఏరుకుల నాగేశ్వరరావు మొదలగువారు పాల్గొన్నారు

# షిరిడి సాయిమందిరంలో ఘనంగా భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

## -దేవాలయాల్లో పోటెత్తిన భక్తులు
## -భక్తులచే పాలాభిషేకం

వైరా సూర్య మేజర్ న్యూస్::-
వైరా పట్టణంలోని ఐదో వార్డ్ లో సాయి నగర్ లో ఉన్న వేంచేసి ఉన్న షిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుక ను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు వైరాలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం గండగల పాడు క్రాస్ రోడ్ లో ఉన్న సాయిబాబా దేవాలయం( చిన్న షిరిడి) నందు భక్తులు గురు పౌర్ణమి వేడుకలకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు షిరిడి సాయిబాబా మందిరంలో ఉదయం ఆరు గంటల నుండి కాగడ హారతి విశేష పంచామృత సహిత పండ్ల రసాలు వివిధ నది జలాలతో స్వామివారికి అభిషేకాలు అలంకారాలు అర్చనలు నిర్వహించారు సాయిబాబా మందిరంలో ఉన్న ఉత్సవ విగ్రహానికి వచ్చిన భక్తులచే పాలాభిషేకం మరియు తీర్థ ప్రసాద వితరణ బాబా వారికి లడ్డు వేలం పాట నిర్వహించారు 12 గంటలకు మధ్యాహ్న హారతి నిర్వహించారు మందిరంలో నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలో శ్రీ వాసవి నటరాజ భక్త బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు అర్చకులు శ్రీ రంగు పట్ల ప్రసాద్ శర్మ శ్రీ తాటి కొండల ఆదిత్య అనంతరాయ శర్మ శ్రీ ఆశిష్ పాండే వచ్చిన భక్తులకు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు గురుపౌర్ణమి విశిష్టతను వివరిస్తూ వ్యాసమహర్షి జన్మదినం గుర్తుగా పౌర్ణమి అంటారని సృష్టికి ఆధారమైన వేదాలను నాలుగు భాగాలుగా సులభతరం చేసి అందించినందుకు వేద మహర్షి వేద వ్యాసు దని పిలవబడతారని తెలిపారు వ్యాసమహర్షి శ్రీ మహాభారతం భాగవతం అష్టాదశ 18 పురాణాల్లో రచించారని ముఖ్యంగా హిందువులు అందరూ గ్రహించవలసింది వ్యాసమహర్షి సపనత చిరంజీవి ఒకరిని వీరి అవతారానికి మరణం లేదని వ్యాస పూర్ణమి పర్వదినాన జగద్గురులు చతుర్మాస వ్రతం ప్రారంభం పూజతోనే ప్రారంభిస్తారని తెలిపారు జీవించి ఉండే శ్రీ వ్యాసమహర్షిని గురు పౌర్ణమి రోజున అందరూ స్మరించాలని పూజించాలని వీరిని ఆరాధించాలని అంతేగాని మన ధర్మానికి సంబంధించిన గురువులుగా భావించకూడదని ఈ సత్యాన్ని ప్రతి ఒక్కరు పిల్లలకు తెలియచేయాలని తెలిపారు శుక్రవారం ఆషాడ బహుళ భాగ్యం రోజున బాబా వారికి 108 కలిశాలతో అభిషేకాలు నిర్వహిస్తారని తదనంతరం మహా పూర్ణహతి కల శోద్భాసన



మాల దీక్ష విసర్జన పండితుల ఆశీర్వచనం ఉంటాయని తెలిపారు అనంతరం విచ్చేసిన భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు గురు పౌర్ణమి పురస్కరించుకొని అన్నప్రసాద కార్యక్రమానికి శ్రీ రామినేని వరాలమ్మ కుమారుడు కోడలు నాగేశ్వరరావు నర్మద మనవడు మనవరాలు కార్తీక్ ఈశ్వర్ కారుణ్య రూ25000. విరాళంగా అందజేశారు అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో అన్న ప్రసాదం స్వీకరించారు మందిరంలో అన్నదాన కార్యక్రమానికి మూడు కౌంటర్లు ఏర్పాటు చేశారు మహిళా కౌంటర్ ను 5వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత ప్రారంభించారు పురుషుల కౌంటర్ లలో మందిర కోశాధికారి లగడపాటి బోస్ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ తల్లపరెడ్డి గోపాలకృష్ణారెడ్డి మిద్దె సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు ప్రారంభించారు మందిరంలో జరిగిన లడ్డు వేలం పాటలో శ్రీకృష్ణ మెటల్ స్టోర్స్ అధినేత మిట్టపల్లి శ్రీమన్నారాయణ పద్మావతి దంపతులు పాల్గొని రూ5.216 లకు అందుకున్నారు అన్నప్రసాద కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ లయన్స్ ఐ హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వై బుచ్చి రామారావు గజ్జల కృష్ణమూర్తి డి సత్యనారాయణ నాళ్ళ అప్పారావు చెరుకూరి శ్రీనివాసరావు చింతలపూడి వెంకటేశ్వరరావు ఏలూరి నరసింహారావు నూకల ప్రసాద్ రావు మిట్టపల్లి సత్యంబాబు నల్లమోతు లక్ష్మీనారాయణ నూకల అన్నపూర్ణ రాయల అన్నపూర్ణ రాయలరోజ గుంటి పద్మ మిట్టపల్లి నరసింహారావు సరిపుడి రాము హరిహర అయ్యప్ప క్షేత్రంలో చైర్మన్ కొప్పురావూరి వెంకటకృష్ణ సెక్రెటరీ రంగా జనార్ధన్ రావు పెనుగొండ రామారావుశిరిడి సాయిబాబా దేవాలయం గండగల పాడు అన్నప్రసాద కార్యక్రమంలో పి రవీందర్ దొంతబోయిన చింతయ్య మురిసెట్టి జనార్ధన్ బండారు పల్లి భాస్కరరావు నల్లమోతు వెంకటేశ్వరరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌ను పరిశీలన

సూర్య ప్రతినిధి ఖమ్మం
దానవాయిగూడెం డంపింగ్ యార్డ్‌ను నగరపాలక కమిషనర్ అభిషేక అగస్త్య గురువారం సందర్శించి బయోమైనింగ్ కార్యకలాపాలను నేరుగా జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. అంతేకాకుండ సుస్థిర ఘనవ్యర్థాలు నిర్వహణలో భాగంగా సి డి ఎం ఏ లైవ్ జూన్ సమావేశంలో పాల్గొని, స్థలంలో జరుగుతున్న బయోమైనింగ్ కార్యకలాపాలను వివరించారు. అక్కడ పని చేసే సిబ్బందికి అధికారులకు తగు



సూచనలు చేశారు.

# ఆర్ఎంపీలు, పీఎంపీలు ప్రధమ చికిత్సకే పరిమితం!

## -నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తే చర్యలు
## -డిఎం అండ్ హెచ్ ఓ కళావతి బాయ్.



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్
నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీలు, పీఎంపీలు వైద్యం చేస్తే వారిపై చట్టపరిమైన కఠిన చర్యలు ఉంటాయని డిఎం అండ్ హెచ్ ఓ..... అన్నారు స్థానిక మండల వైద్యులు. సిబ్బందితో కలిసి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న ఆర్ఎంపి వైద్యులు. మెడికల్ షాపులను తనిఖీ చేశారు. ఆర్ఎంపీ లు ఫస్ట్ ఎయిడ్ వైద్య మాత్రమే చేయాలని. బెడ్స్ ఉపయోగించరాదని. స్టెరైడ్ ఇంజక్షన్స్ ఇవ్వరాదని . మెడికల్ షాపులలో సర్టిఫికెట్ హోల్డర్స్ మాత్రమే ఉండాలని ఆమె అన్నారు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి ఎవరైనా వైద్య సేవలు అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ప్రజలందరూ స్థానిక మండల ఆరోగ్య కేంద్రంతో పాటు గ్రామాల్లోని హెల్త్ సబ్ సెంటర్ల లో వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆమె వెంట డి ఐ ఓ చందు నాయక్. కామేపల్లి మండల వైద్యాధికారి శిరీష ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వామ్మో వైరా కార్గో పార్సిల్

## -సమయపాలన ఎక్కడ?
## -పార్సిల్ కోసం వచ్చిన వారిపట్ల ఆగ్రహంగా మాట్లాడుతున్న నిర్వాహకులు
## -అంతా మా ఇష్టం సమయపాలనతో మాకెందుకు




**వైరా టౌన్ (సూర్య న్యూస్):-**
వైరా బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కార్గో పార్సిల్ సర్వీస్ నిర్వహణలో సమయపాలన పాటించడం లేదంటూ కార్గో సేవలు పొందేవారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్గో పార్సిల్ కోసం వెళ్లిన వారి పట్ల అక్కడ ఉన్నవారు కాంట్రాక్టర్ దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణ సైతం వినిపిస్తున్నాయి. ఈ బస్టాండులో కార్గోనడిపిస్తున్న నిర్వాహకులు వచ్చిన పార్సిల్ కి పది రూపాయలు అదనంగా తీసుకుంటున్నారు పలువురో తెలుపుతున్నారు. డెలివరీ అయిన పార్సిలకు ఫోన్ చేసి సమాచారం కూడా తెలపడం లేదని ఎవరైనా సమాచారం అడిగితే ఎలాంటి సమాధానం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.కార్గో లో వచ్చిన పార్సెల్ తీసుకుపోవడానికి వచ్చిన వారు గంటల తరబడి అక్కడ ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడింది ,ఎవరైనా ఎందుకు ఇంత లేటుగా వస్తున్నారు ఇంత సమయం వృధా చేస్తున్నారు అని అడిగితే అంత మా ఇష్టం ఎప్పుడైనా వస్తాం ఎప్పుడైనా పోతామంటూ అంటున్నాడని పలువురు తెలుపుతున్నారు. ఇటీవల కాలంలో రైస్ బ్యాగును పోగొట్టారు రైస్ బ్యాగ్ పోయిన విషయం బస్టాండ్ లో ఉన్న అధికారులు అందరికీ తెలుసని సమాచారం. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారు వైరా బస్టాండ్ నందు కార్గో సర్వీస్ సమయపాలన పాటించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడటంతో పాటు గంటల తరబడి వేచి చూడడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పూలు పార్సిల్ వారు బస్టాండ్ వద్ద ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడింది. అసలు కార్గో సమయపాలన ఏమిటి, ఎప్పటి నుంచి ఎప్పటివరకు ఉండాలి ,కార్గో సర్వీస్ ప్రజల పట్ల ఏవిధంగా ఉండాలి ప్రజలకు సేవలు అందించే కార్గో ప్రజల్ని ఇబ్బంది పెడుతుంటే ప్రజలకు ఇంకేం నమ్మకం ఉంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వైరా బస్టాండ్ లోని కార్గో సేవలపై దృష్టి సధించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

## -పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు



**బోనకల్ సూర్య మేజర్ న్యూస్ ):**
ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా ఉపాధ్యాయులందరూ పనిచేయాలని పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రంగారావు అన్నారు. గురువారం పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన సంఘ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయ పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లోని ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కృషితో ఉపాధ్యాయ పెండింగ్ బిల్లు 700 కోట్లు విడుదల అయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల బాధ్యులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా గురువులను సన్మానించిన బిజెపి రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**
గురు పౌర్ణమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ గల్లా సత్యనారాయణ, గల్లా శరణ్య తో కలిసి తమకు విద్యాబుద్ధులు నేర్పించినటువంటి కోయా సులోచన మేడం ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా, బోనకల్ మండలం, రావినూతల ఉన్నత పాఠశాలలో నాకు నా శ్రీమతి గల్లా శరణ్యకు విద్య నేర్పిన గురువు కోయా సులోచన మేడం ను గురు పౌర్ణమి సందర్భంగా రఘునాథపాలెం మండలం, వేపకుంట్ల ఉన్నత పాఠశాలలో కలిసి సాలువాతో సత్కరించడం జరిగిందని అన్నారు. మేము సులోచన మేడం నుండి జ్ఞానం, విజ్ఞానం, చదువు, సంస్కారం, క్రమశిక్షణ, పోరాటం, నిబద్ధత, ధర్మం, విలువలు నేర్చుకున్నామని అన్నారు. ఈ సందర్భంగా కోయా సులోచన మేడం మాట్లాడుతూ గల్లా సత్యనారాయణ శరణ్య



ఇద్దరూ రావినూతల ఉన్నత పాఠశాలలో నా స్టూడెంట్స్ అని, ఇద్దరూ చాలా క్రమశిక్షణ కలిగిన విద్యార్థులు అని అన్నారు, గురు పౌర్ణమి సందర్భంగా నేడు ఇక్కడకు వచ్చి సన్మానించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పొట్లపల్లి నాగేశ్వరావు, సాయి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు..

## -అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
## -భీమా, కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరి అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తాం
## -జాతీయ మత్స్య రైతుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, జాతీయ మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్య రైతుల సాధక బాధకాలను సుదీర్ఘంగా చర్చించారు. మత్స్య రైతులకు భీమా, కిసాన్ క్రెడిట్ కార్డు మంజూరు, ఇతర సదుపాయాల కల్పన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. భారతదేశంలో 3 సంవత్సరాలకు సరిపడా ఆహార ఉత్పత్తుల నిలువ సామర్థ్యం కలిగి ఉన్నామని అన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని యువత కూడా రైతాంగం వైపు ఆసక్తి చూపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివ ప్రసాద్, సంబంధిత అధికారులు, మత్స్య రైతులు, తదితరులు పాల్గొన్నారు.




# స్వామివారికి పంచామృతాభిషేకములు



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 10 :**
పట్టణం లో గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ షిరిడి సాయి ధ్యాన మందిరంలో ఆలయ పూజారి ఎలమంచిలి మధుసూదన శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకములు చందనాభిషేకం, పుష్పాభిషేకాలను నిర్వహించారు. బ్రహ్మశ్రీ భమిడిపాటి రవి కృష్ణ శర్మ చే 9 దీపాలను వెలిగించి విశేష పూజలను మరియు వాటి విశిష్టతపై మాట్లాడారు. భక్తులు బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శ్రీ షిరిడి సాయి ధ్యాన మందిర కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు ప్రారంభించారు అనంతరం శ్రీ షిరిడి సాయి ధ్యాన మందిరం కల్లూరు పట్టణ పెద్దల ఆధ్వర్యంలో గురు పౌర్ణమి సందర్భంగా (గురువులను) ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు లక్కినేని రఘు కల్లూరు పురపాలక ఇన్చార్జ్ కమిషనర్ సంపత్ కుమార్, పుర మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరావు, పి ఆర్ డి ఈ రవీంద్రబాబు, ఎస్సై డి హరిత ప్రత్యేక పూజలు ఆలయ కమిటీ సభ్యులు కొప్పురపు బలరాం, గుగులోతు బాలాజీ, గుండ్ల పుల్లారావు, గార్లపాటి శ్రీనివాసరావు, హరి లు, రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో గురుపౌర్ణమి ఉత్సవం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
గురుపౌర్ణమిను పురస్కరించుకొని దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు ఘనంగా ఉత్సవాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసం స్థల అధినేత ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు గురువుల ప్రాముఖ్యతను వివరించారు. గురువు ఒక దిశా నిర్దేశకుడు మాత్రమే కాకుండా, విద్యార్థి జీవితాన్ని మారుస్తున్న మార్గదర్శకుడని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ, "గురువు అంటే కేవలం విద్య బోధించేవాడు కాదు. జీవితం లో విలువలు, క్రమశిక్షణ, నైతికతలను బోధించే ప్రేరణాత్మక శక్తి కూడా. విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవడంలో గురువు పాత్ర అత్యంత కీలకం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చి స్థానిక ఎన్నికల్లో పోటీకి రావాలి

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**

ఏన్కూర్ మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులలో సమావేశం మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల, హామీలను అమలు చేసి, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఏన్కూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయి మళ్లీ కేసీఆర్ నాయకత్వం కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదన్నారు. ఎన్నికల సమయంలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500, రాజీవ్ యువవికాసం పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల యువతి, యువకులకు ఉపాధి కల్పనకు సబ్సిడీ రుణాలు అందిస్తామన్నారు. రాజీవ్ యువవికాసం పేరుతో దరఖాస్తులు స్వీకరించి యువతలో ఆశచూపి మధ్యలోనే నిలిపివేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమైందని, ప్రభుత్వం ఉపాధి అవకాశాలు యువతకు కల్పిస్తుంది అనుకుంటే అవి నీటి మూటలే అయ్యాయని ఆరోపించారు. రూ.2 వేల వృద్ధాప్య పెన్షన్ ను రూ.4 వేలు చేస్తామన్నారు, వికలాంగులకు రూ.6 వేలు పెన్షన్ ఇస్తామన్న హామీలు అలాగే మిగిలిపోయాయని, ప్రభుత్వం ఏర్పడి దాదాపు 19 నెలల కావొస్తున్న హామీలు హామీలుగానే ఉండిపోయాయన్నారు. రైతు బంధు రెండు పంటలకు ఎగనామం పెట్టారని, రైతు రుణమాఫీ 60శాతం



రైతులకు కాలేదని, రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా రూ.10 లక్షలకు పెంచుతామని ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారం చేపట్టిందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి సొంత భూమి కలిగిన అర్హులైన లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలని, వారికున్న స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూములను అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలన్నీ అభివృద్ధి జరిగి సస్యశ్యామలంగా ఉన్నాయన్నారు. రైతులు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించారన్నారు. రాబోయే అన్ని ఎన్నికల్లో ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా కోర్టులోనే ఓటుతో బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ చాంద్ పాషా, భూక్యా ధర్మ నాయక్, షేక్ బాజీ, భూక్యా వినోద్, షేక్, నాగులమీరా, షేక్ యాకూబ్ పాషా, రచబండి వీరభద్రం షేక్ జాను, శివకృష్ణ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# గురువులకే గురువు సద్గురు సాయినాథుడు

## – సాయి భజనలతో హోరెత్తిన పెనుబల్లి, వి ఎం బంజర్ గ్రామాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



గురు పౌర్ణమి సందర్భంగా సద్గురు సాయిబాబా మందిరాలు భక్తులతో కిటకిటలాడాయి. పెనుబల్లి మండలం వి ఎం బంజర్ గ్రామం లోని శ్రీ రాజ సాయి మందిరంలో, టేకులపల్లి, ఎర్ర బంజర్ గ్రామాలలో మందిరాలలో గురు పౌర్ణమి ఉత్సవాలను వైభోగమేతంగా నిర్వహించారు. పెనుబల్లి గ్రామంలో పెనుబల్లి సాయి పీఠం ఆధ్వర్య ంలో గురు పౌర్ణమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. రాజస్థాయి మందిరం కమిటీ అధ్యక్షులు జెన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు. సాయినాథునికి సేజ్ హారతి అనంతరం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. సాయినాథుని ప్రత్యేక అలంకరణలతో భక్తులకు కనువిందు చేశారు. రాజస్థాయి మందిరంలో, పెనుబల్లి సాయి పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాయిబాబా కీర్తనలు, సాయిబాబా చాలీసా, సాయి భజనలతో మారుమోగిపో యాయి. శ్రీ రాజా సాయి మందిరంలో వేలాదిగా భక్తులు మందిరం వద్దకు చేరుకుని ధుని ప్రదక్షణ చేసి సాయినాథుని దర్శించి తీర్థప్రసాదాల స్వీకరించారు. మధ్యాహ్నం హారతి అనంతరం మహా ప్రసాదం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**పెనుబల్లిలో.....** పెనుబల్లి గ్రామంలో పెనుబల్లి సాయి దీక్ష పీఠం ఆధ్వర్యంలో కోదండరామ స్వామి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సద్గురు సాయి నాథుని భారీ చిత్ర పటాన్ని పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి గీతాలు, సాయి నామ భజనలతో హోరెతించారు. పెనుబల్లి గ్రామ పెద్దలు కోటగిరి సుధాకర్, రామాలయ ధర్మ కర్త చిట్లూరి సత్యనారాయణ, సాయి దీక్ష పీఠం బొర్రా శ్రీనివాసరావు, గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్నారు. అర్చకులు శ్రీరంగం వెంకటాచార్యులు మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి పీఠం నాయకులు గోపు మురళి, బొర్రా శ్రీను, శీలం రామస్వామి సాయి భజన గేయాలతో భక్తులను ఉర్రుతలూగించారు. గ్రామ భక్తులు సాయిన ాధునిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సాయి పీఠం ఆధ్వర్యంలో మహా అన్నదాత ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు.

# 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

## -ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడీల కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్

## -సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

బిసి లకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడీల కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బిసిపిఎఫ్, బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఏస్తమని చెప్పడం బీసీ లను మోసం చేయడమే అన్నారు. నేడు 10వ తేదీన హైదరాబాద్ లో జరిగే క్యాబినేట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని, 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట తప్పి.. ఎన్నికలను జీ.ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో కూడా 42శాతం బీసీలకు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని బిసి సామాజిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి




ఈనెల 15 న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలతో బిసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహా ధర్నా కు బిసి ల నుండి అన్ని సంఘాలు, ప్రజలు, వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే, ఎంపీ ల వరకు రాజకయపార్టీల కతీతంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు, రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి పెద్దయెత్తున పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం హైదరాబాద్ లో ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీల మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్ గౌడ్, ప్రణీల్ చందర్, సుర్వి యాదయ్య గౌడ్, దేవి రవీందర్, సుప్ప ప్రకాష్, వల్లూరి వీరేష్, నవీన్, సాగర్, రాజేష్, మేకల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# విశ్వనాథం కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసిన శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ కమిటీ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**

కొణిజర్ల మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఇలాసాగరపు విశ్వనాథం అనారోగ్యం చేత ఇటీవల మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు వారి ఇంటికి వెళ్లి విశ్వనాథ%శీ% సతీమణిని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ కోశాధికారి కొలిచలం చిరంజీవి గౌరవ సలహాదారు దేర్ విద్యా సంస్థల చైర్మన్ కిరణ్ గౌరవ సలహాదారు కోట ్రి పరుశురాములు సయుక్త కార్యదర్శి గుమ్మడెల్లి సైదారావు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ కొణిజర్ల మండల ఇంచార్జ్ ఇలాసాగరపు ప్రసాద్ జిల్లా యువత అధ్యక్షులు రాచర్ల రాజు యూత్ సభ్యులు పోరళ్ల కృష్ణ స్థానిక కుల బ%శీ%దువులు పాల్గొన్నారు.

# వంశీ చందర్ రెడ్డి ని సన్మానించిన పిసిసి ప్రధానకార్యదర్శి:-కట్ల రంగారావు



**వైరా సూర్య మేజర్ న్యూస్::-**

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు చల్లా వంశీ చందర్ రెడ్డి ని కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు. ఖమ్మం సంజీవరెడ్డి భవన్ కాంగ్రెస్ కార్యాలయం నందు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీ చంద్ రెడ్డిని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రెస్ పార్టీ నాయకుల కట్ల సంతోష్, క ట్ల నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు, బండ్ల కృష్ణ తదితరులు కలిసి కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో సమయంలో పార్టీని అంటిపెట్టుకొని ఉన్నవారికి పార్టీ మరియు ప్రభుత్వ పదల్లో అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇటీవల పిసిసి ప్రధాన కార్యదర్శిగా కట్లా రంగారావుకి చల్లా వంశీచందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## త్రిబుల్ ఐటీ సీట్ సాధించిన విద్యార్థినికి ఘనంగా సన్మానించిన

### -మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మొహమ్మద్




**వైరా సూర్య మేజర్ న్యూస్ః**

వైరా మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో షేక్ నాగుల్ మీరా జాన్.బి కుమార్తె షేక్ జమీనా రెబ్బవరం స్కూల్ నందు చదివి 10వ తరగతిలో 563 మార్కులు . సాధించి అలాగే బాసర నందు త్రిబుల్ ఐటీ సీటు సంపాదించిన సందర్భంగా ఖానాపురం యుపిఎస్ స్కూల్ నందుఆపాపను ఘనముగా.సన్మానించడం జరిగినది. అనంతరం స్కూల్ హెడ్ మాస్టర్ కిలారు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో' 'మాజీ జిల్లా.కో.ఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మహమ్మద్." మరియు స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ ఉపాధ్యాయునీలు మాట్లాడుతూ ఏడవ తరగతి వరకు ఖానాపురంలో చదివి అనంతరం త్రిబుల్ ఐటీ సీట్ సాధించటం ఖానాపురం గ్రామానికి గర్వకారణమని ఇప్పటి వరకు గ్రామం నుండి ఏ విద్యార్థి "త్రిబుల్ఐటీ" సాధించలేదని జమీనానుఅభినందించటంజరిగినది ఇలాంటి అమ్మాయికి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు కూడా అభినందనలు తెలియజేస్తూ పై చదువులు చదివి పేరుఉద్యోగం సాధించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా పనిచేద్దాం

### -పి.ఆర్.టి.యు జిల్లా కమిటీ



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

పిఆర్టియు ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు వై వి ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షుడు గుడిపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన పి ఆర్ టి యు ఖమ్మం అర్బన్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు సమస్యల సేకరణలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రోటరీ నగర్, పాండురంగాపురం, కైకొండాయిగూడెం, బల్లేపల్లి, పుట్టకోట, కొత్తగూడెం, వెలుగుమట్ల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కలుసుకోనైనది. సందర్భంగా వైవి మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుపరిచి ఓ పి ఎస్ విధానాన్ని అమలు పరచాలని, జిపిఎఫ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కెవి రమణ,అర్బన్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, రవి కిరణ్ జిల్లా ఉపాధ్యక్షురాలు సుజాత, రామకృష్ణ, అచ్యుత్, మురళీకృష్ణ, రంగారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

## రామకృష్ణ వసంత దంపతుల జన్మదిన సందర్భంగా 50 నోటు పుస్తకాలు వితరణ




**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 10 :**

పట్టణంలో గలఅంబేద్కర్ నగర్ కు చెందిన ఉబ్బన రామకృష్ణ (న్యాయవాది) జోనలగడ్డ వసంత (ప్రభుత్వ ఉపాధ్యాయురాలు) దంపతుల జన్మదిన వేడుక సందర్భంగా నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు తనవంతుగా స్ఫూర్తి ఫౌండేషన్ తలపెట్టిన ఒకపలక ఒక బలపం ఒక పుస్తకం అనే కార్యక్రమానికి 50 నోటు పుస్తకాలను మంగళవారం అందించమని స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కి అందిచటం జరిగింది ఈ కారిక్రమములో వాలంటీర్లు స్ఫూర్తిఫ్యామిలీస్ హర్షం వ్యక్తం చేశారు.

# పెండింగ్ ఫీజులు రీయంబర్స్ మెంట్స్&స్కాలర్ షిప్స్ తక్షణమే విడుదల చేయాలి

-ఆర్థిక ఇబ్బందులు ఉంటే విద్యార్థుల ఫీజులు బకాయిలు ఎందుకు ఉన్నాయి.? మంత్రులు, ఎమ్మెల్యేలు జీతాలు ఎందుకుండవు.?

-ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉండి జిల్లాకు ఒరిగింది ఎమిటి?

- తక్షణమే స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి, -జిల్లా మంత్రులను అడ్డుకుంటాం.

- దద్దమ్మ ప్రభుత్వం, సన్యాసి ప్రభుత్వం అన్న రేవంత్ రెడ్డి ఫీజులు విడుదల చేయకుండా దద్దమ్మ ప్రభుత్వం అనిపించుకున్నాడు.

- కలెక్టరేట్ ధర్నాకు భారీగా తరలివచ్చిన విద్యార్థులు,-భారీ ప్రదర్శన, ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ధర్నా కంటే ముందు విద్యార్థి మహా ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ ఎదుట బైఠాయించి మా స్కాలర్ షిప్స్ మాకు ఇవ్వాలి, స్కాలర్ షిప్స్ బిక్ష కాదు మా హక్కు అంటూ నినాదించారు.ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు "పోనుకుల సుధాకర్" అధ్యక్షన జరిగిన మహా ధర్నాలో ఎస్ఎఫ్ఐ "రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు" మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 లో ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని నాటి ప్రభుత్వం తీసుకుని వచ్చింది. ప్రభుత్వమే సామాజికంగా, ఆర్థికంగా వెనుక బడిన వర్గాల విద్యార్థులకు డిగ్రీ ప్రొఫెషనల్ కోర్సులు, యూనివర్సిటీ విద్య చదువుతున్న విద్యార్యులకు ఈ ఫీజును చెల్లిస్తుంది. తెలంగాణ రాష్ట్రంగా విభజన చెందినా తర్వాత ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని మార్చాలని చూసింది. విద్యార్థుల ఉద్యమించటంతో వెనక్కు తీసుకుంది. 2014 నుండి 2018 వరకు ఫీజులు చెల్లించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2019- 20 విద్యాసంవత్సరం కొంత బకాయిలను ఉంచింది. అప్పటి నుండి రాష్ట్రంలో 2024 వరకు సుమారు 5358 కోట్ల స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు ఇతర స్కీం లకు వాడుకుందన్నారు. విద్యార్థులకు ఒక్క పైసా చెల్లించకుండా వారి చదువుల నుండి మధ్యలోనే డ్రాప్ అయ్యే చర్యలకు పూనుకుంది. బిఆర్ఎస్ పాలనలో ఫీజు బకాయిలు ఇవ్వలేదని, ఈ పథకాన్ని తీసుకుని వచ్చింది మా కాంగ్రెస్ అని మేం అధికారంలోకి వస్తే ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామని, మరింత అభివృద్ధి చేసి అందరికి బకాయిలు లేకుండా ఇస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టో లో హామీని ఇచ్చిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఫీజుల బకాయిలు చెల్లించలేదు. పైగా ఆర్థిక పరిస్థితి బాగా లేదని బుకాయిస్తుంది. ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ పథకానికి సవరణలు చేసి ముందు విద్యార్థుల డబ్బులు పెట్టి చదువుకోవాలని తర్వాత మేము ఫీజు రీయింబర్స్ చేస్తామని వాదిస్తోంది. ఈ పథకం కింద రాష్ట్రంలో 13 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులు చదువుతున్నారు. వారికి గత ప్రభుత్వాల బకాయి, కాంగ్రెస్ ఇవ్వాల్సిన నిధులు కలిపి 8,158 కోట్లు నిధులు ఇవ్వాలి. ప్రైవేట్ కళాశాలలు, విద్యాసంస్థలు విద్యార్థులకు ఫీజులు ప్రభుత్వం ఇవ్వడం లేదని పేరుతో విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారు. తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారు. విద్యార్థుల ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలు నిర్వహిస్తామని చెప్పి యూనివర్సిటీలో పరీక్షలు బంద్ చేసి మరీ నిరసనలు చేశారు. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లు మూత పడ్డాయి. ఉస్మానియా, కాకతీయ లాంటి రాష్ట్ర యూనివర్సిటీలు, చివరకు సెంట్రల్ యూనివర్సిటీలో చదివే విద్యార్థులు కూడా తమ చదువులను మధ్యలో డ్రాప్ చేస్తున్నారు. ముందు విద్యార్థులు కట్టాలని తర్వాత విద్యార్థి అకౌంట్ లో నిధులు వేస్తామని పేరుతో నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం తప్పుకుంటుంది. విద్యార్థులు తమ ఫీజులు విడుదల చేయాలని నిరసనలు చేస్తున్నారు. రోడ్ల పైకి వస్తున్నారు. హక్కులు అడుగుతున్న విద్యార్థుల పై పోలీసులు అరెస్టు చేసి కేసులు పెడుతున్నారు. వేలాది మంది విద్యార్థులు రోడ్లపైకి వచ్చి తమ ఫీజులను ఇవ్వాలనీ పోరాడుతున్నారు. అయినా ప్రభుత్వం విద్యార్థులగోడును వినడంలేదు. ప్రత్యర్థులను సన్యాసులు, దద్దమ్మలు అని. తిట్టె రేవంత్ రెడ్డి ఫీజులు ఇవ్వకుండా ఫెయిల్ అయ్యారని ఫీజులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు బకాయిలు ఇవ్వమంటే ఆర్థిక పరిస్థితులు బాగాలేదని. చెప్పిన ముఖ్యమంత్రి మరి ఎమ్మెల్యేలు, మంత్రులకు జీతాలకు డబ్బులు ఏలా వస్తున్నాయని ఆరోపించారు. తక్షణమే ఫీజులు విడుదల చేయకుంటే " ఛలో హైదరాబాద్" కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

**%జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి ఉపయోగం లేదు**

ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఈ జిల్లాకు చేసిందేమి లేదని విద్యార్థులు ఫీజులు ఇవ్వాల్సిన భాద్యత తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ అన్నారు. ఫీజులు విడుదల చేయకుండా వ్యవరిస్తే జిల్లాలో మంత్రులను ఏక్కడకక్కడ అడ్డుకుంటామని తెలిపారు.విద్యార్థులు అంతకు ముందు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి.రాజు, జిల్లా సహాయ కార్యదర్శి డి.వెంకటేష్, జిల్లా నాయకులు వరుణ్, హారిష్, మణికంఠ,వినోద్, సుశాంత్, సాయికుమార్, ప్రేమ్ కుమార్, సుకన్య, ప్రవళిక, భాను, త్రినాథ్,మనోజ్, శశాంక్, సాయి, కార్తీక్,నవీన్, సాత్విక, శ్రీలత, నవ్య ,భవాని, రమ్య పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**కల్లూరు జులై10(సూర్య న్యూస్)**

కల్లూరు పట్టణం లో గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ షిరిడి సాయి ధ్యాన మందిరంలో ఆలయ పూజారి ఎలమంచిలి మధుసూదన శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకములు చందనాభిషేకం, పుష్పాభిషేకాలను నిర్వహించారు. బ్రహ్మశ్రీ భమిడిపాటి రవి కృష్ణ శర్మ చే 9 దీపాలను వెలిగించి విశేష పూజలను మరియు వాటి విశిష్టతపై మాట్లాడారు. భక్తులు బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శ్రీ షిరిడి సాయి ధ్యాన మందిర కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రావు ప్రారంభించారు. అనంతరం శ్రీ షిరిడి సాయి ధ్యాన మందిరం వారు మరియు కల్లూరు పట్టణ పెద్దల ఆధ్వర్యంలో గురు పౌర్ణమి సందర్భంగా (గురువులను) ఉపాధ్యాయులను మరియు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రావు, కల్లూరు మాజీ జడ్పీటిసి లక్కీనేని రఘు లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులకు లక్కినేని రఘు, కల్లూరు పురపాలక ఇన్చార్జ్ కమిషనర్ సంపత్ కుమార్, పుర మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరావు, పి ఆర్ డి ఈ రవీంద్రబాబు, ఎస్సై హరిత తదితరులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొప్పరపు బలరాం, గుగులోతు బాలాజీ, గుండ్ల పుల్లారావు, గార్లపాటి శ్రీనివాసరావు, హరిలు, రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# ఔదార్యం చాటుచున్న డాక్టర్ లక్కినేని రఘు

## -పలుకుటుంబాలని పరామర్శించి, ఆర్థికసాయం



**కల్లూరు జులై 10,(సూర్య న్యూస్ ):**
మున్సిపాలిటీ పట్టణ పరిధిలో పలు రకాల సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పలువురికి మాజీ జెడ్పిటిసి డాక్టర్ లక్కినేని రఘు ఆర్థిక సహాయం అందిస్తూ తనౌధర్యాన్ని చాటుకుంటున్నారు. స్వతహాగా రాజకీయ రంగంలో ప్రజా సేవలు అందించే కుటుంబం నుంచి వచ్చిన ఆయన రకరకాల సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారి వివరాలు స్వయంగా తెలుసుకుని వారి కుటుంబాలకు వెళ్లి తన వంతు ఆర్థిక సహాయం అందిస్తూ అధైర్య పడకండి అందరికీ అండగా ఉంటాం అని భరోసా ఇస్తూ బాధితులకు కొండంత అండగా నిలుస్తున్నారు. ప్రముఖ సైకిల్ రిపేర్ సీనియర్ మెకానిక్ తన కాలికి గాయమై ఇంటికి పరిమితం అవడంతో కుటుంబం పరిస్థితులు ఎదుర్కొంటున్న సమయం లో స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకుని 25 కేజీల బియ్యం ప్యాకెట్ మూడువేల రూపాయలు నగదు వారికి అందించారు. ప్రముఖ పాత్రికేయులు ఉబ్బన. బాబురావు( చంటి మన తెలంగాణ) తన కాలుకి గాయమై వైద్య సహాయం పొందుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం వారికి మూడు వేల రూపాయల నగదు అందించారు. కప్పలబంధం రోడ్లో తోట ధర్మ తండ్రి గారి దశ దిన కర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల నగదు అందించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడిన పుల్లయ్య బంజర రోడ్డుకు చెందిన కుండలాలయను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కోట శివయ్య సతీమణి సులోచన గుండె సంబంధిత వ్యాధితో ఖమ్మంలోని ఒక ప్రముఖ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతుండగా ఆయన వారిని సందర్శించి భయపడవద్దు,ధైర్యంగా ఉండాలని వారికి చెప్పి, అక్కడి వైద్యులతో స్వయంగా మాట్లాడి మెరుగైన వైద్య సహాయం అందించాలని కోరారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు తన వంతు సహకారం అందిస్తూ అండదండగా నిలుస్తున్న డాక్టర్ లక్కినేని రఘు సేవలు ఎంతో అభినందనీయమని ప్రజలందరూ చర్చించుకుంటున్నారు.

# ముని్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ





**కల్లూరు జూలై 10 (సూర్య న్యూస్)**
కల్లూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న40 కార్మికులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దారా శ్రీనివాసరావు దంపతులు సుమారు 25వేల రూపాయలు విలువగల దుస్తులను పంపిణీ చేశారు. దాతలను మున్సిపల్ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు అభినందించారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు లైన్స్ క్లబ్ అండగా ఉంటుందని, మున్సిపల్ కార్మికులు చేస్తున్న పని వల్ల మనమందరం ఆరోగ్యంగా ఉంటున్నామని అలాంటి వారిని మనం గౌరవించుకోవాలని అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దార శ్రీనివాసరావు అల్లుడు జన్మదినం పురస్కరించుకొని మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కల్లూరు మండల అధ్యక్షులు శ్రీనివాసరావు సభ్యులు చలువాది నగేష్, గంగుల నారాయణరావు, ఆర్యవైశ్య ప్రముఖులు పసుమర్తి రాంబాబు, రాయల సత్యనారాయణ,దారా సురేష్ ,దాతలు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంకు దిక్సూచి ఉపాధ్యాయ గురువులు

## బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
సమాజం కు దిక్సూచి లు ఉపాధ్యాయ గురువులేనని నేలకొండపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు.మండలం లోని సింగారెడ్డిపాలెం, నేలకొండపల్లి గ్రామాలలో గురు పౌర్ణమి సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తల్లిదండ్రుల తరువాత గురువులే మార్గదర్శకులుగా నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, కళ్యాణం నాగేశ్వరరావు. సూరేపల్లి జ్ఞానరత్నం, ఎలిగేటి గిరి, గెల్లా నాగసాయి,కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.



# ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు శ్రీనివాస్ ముందస్తు అరెస్ట్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడి కి వెళ్లకుండా స్థానిక పోలీసులు ఆ పార్టీ రాష్ట్ర యువజన ఉపాధ్యాక్షుడు పసుమర్తి శ్రీనివాస్ ను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేయటం, ప్రవేట్ పాఠశాలలు ఫీజుల నిలువు దోపిడి ని ఆరికట్టాలని డిమాండ్ చేయటం నేరమా అని ప్రశ్నించారు. నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని అన్నారు.అరెస్టుతో వెనక్కి తగ్గేది లేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకునేందుకు ,ప్రవేట్ పాఠశాలల ఫీజలు నియంత్రణ చేసే వరకు ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తీరు మారాలని సూచించారు.

# నేరస్తుడు కోసం గుండాల పోలీసులు గాలింపు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
హత్యాచారం కేసులో నేరస్తుడు కోసం భద్రాధి కొత్తగూడెం జిల్లా,గుండాల పోలీసులు గురువారం గాలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా,నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన కుంభం వీరబాబు (25) అనే యువకుడు 2019 లో గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాచారం కు పాల్పడ్డాడు.అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ మేరకు భద్రాధి కొత్తగూడెం న్యాయస్థానం వీరబాబు ను నేరస్తుడుగా ప్రకటించారు.
న్యాయస్థానం కు హజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. న్యాయస్థానం ఆదేశాల మేరకు వీరబాబు కోసం గురువారం రాజేశ్వరపురంలో గుండాల సీఐ ఎల్.రవీందర్ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు.ఇంటి పరిసర ప్రాంతాలలో ఆరా తీశారు.స్థానిక పంచాయతీ కార్యదర్శి వద్ద నేరస్తుడు కు సంబంధించిన వివరాలు సేకరించారు.13-08-25 లోపు న్యాయస్థానంలో హజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు.కావునా నేరస్తుడు గురించి తెలిస్తే 8712682082, 8712682084 ఈ నెంబర్లకు సమాధానం ఇవ్వాలని సీఐ రవీందర్ కోరారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్య తీసుకోవాలి



## గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్ సింగ్

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – జిల్లాలో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను,వారి తల్లిదండ్రులను నట్టేట ముంచుతున్న ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలపై చర్య తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్ సింగ్ ప్రభుత్వాన్ని కోరారు.గురువారం బావోజితండా గ్రామంలో జరిగిన గిరిజన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు ఒలంపియాడ్, ఇంటర్నేషనల్, టెక్నో, లిటిల్ ఫ్లవర్ ఇలా రకరకాల ముద్దు పేర్లతో దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపించారు.అడ్మిషన్‌ఫీజు,సాధారణ ఫీజు,అదనపు యాక్టివిటీలు, బుక్స్,డ్రెస్సులు ఇలా రకరకాల పేర్లతో లక్షల్లో దండుకుంటున్నారని



అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు.ప్రైవేట్,కార్పొరేట్ కాలేజీలలో గతంలో ఫీజుల నియంత్రణకు సోమేశ్ కుమార్ కమిటీ సిఫారసులు చేసిన పాటించడం లేదన్నారు. ఇంటర్ విద్యకు దాదాపు రూ 5 లక్షలు దోచుకుంటున్నారని ఆరోపించారు. అనుమతి లేని, సరైన సౌకర్యాలు లేని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని అధికారు లను ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో రానున్న కాలంలో ఫీజుల నియంత్రణకు విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జగదాంబ సెంటర్ సాయిబాబా ఆలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)** – గురు పౌర్ణమి వేడుకలను ఇల్లందు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక జగదాంబ సెంటర్ లోని సాయినాధుని ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పూజలు నిర్వహించారు. ఇల్లందు మాజీ



ఎమ్మెల్యే బానోతు హరిప్రియ ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించగా నిర్వాహకులు శాలువాలతో సత్కరించారు.అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో జగదాంబ సెంటర్ సాయినాధుని ఆలయ అధ్యక్షులు అన్నవరపు మల్లికార్జున రావు పాల్గొని భక్తజనులకు గురు పౌర్ణమి శు భాకాంక్షలు తెలిపారు.

# గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా దేవాలయం ప్రత్యేక పూజాలు



**ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– మండలపరిధిలోని శిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమం లో అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని ఆ స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం



సాయిబాబా దేవాలయం కమిటీ వారు తాటి వెంకటేశ్వర్లు ని సన్మానిం చారు. అదేవిధంగా ములకలపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు బిక్కు మల్ల సుధాకర్ తాటిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా దేవాలయం కమిటీ బిక్కు మల్ల వేణుగోపాల్, పద్దం బుజ్జి, ఓబిలి శెట్టి ప్రభాకర్, వేముల నాగేశ్వరరావు, తోకల వాసు రావు, వంటేపల్లి నాగేశ్వరరావు, చవ్వా ప్రసాద్, తదిరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు గ్రామపంచాయతీలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన కుటుంబానికి విద్యుత్ శాఖ అధికారులు ఆర్థిక సహాయం గురువారము అందజేసినట్లు తెలిపారు.ముత్యాలంపాడ్ క్రాస్



రోడ్ గ్రామ పంచాయతీ లో గత 2 సంవత్సరాల క్రితం, టేకులపల్లి మండలంలోని చుక్కలబోడు గ్రామనికి భూక్యా వెంకటేష్ ,విద్యుత్ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి, గత పాలకులు అతని మరణానికి కారణమైనట్లు తెలిపారు. ఆ విషయాన్ని ఇల్లందు నియోజక వర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య దృష్టికి తీసుకోవెల్లగా ,విద్యుత్ అధికారులు తో చర్చించినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ అతని భార్య కు రూ50లక్షలు అదించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఇ,ఎఇ లు, మండల నాయకులు భూక్యా సర్దార్ నాయక్, రాము, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి ప్రత్యేక పూజలు



పలు కార్యక్రమాలను నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు

**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్)** – మండల కేంద్రంలోని దత్తనగర్ శిరిడి సాయిబాబా ఆలయంలొ గురుపౌర్ణమి సందర్భంగా బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు స్వామివారికి వివిధ పండ్ల రసాలు, జలం అభిషేకాలు నిర్వహించిన అనంతరం బాబా వారిని పట్టు వస్త్రాలతో అలంకరించారు. శిరిడి సాయిబాబా ఆలయ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీప ధూప నైవేద్యాల అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కొరకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

# గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు చేయండి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**– వ ం ం డ ల ఎ రి ది, లో బోడుగ్రామపంచాయతీలోని ఎర్రాయి గూడెం గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని గురువారం డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాల నుండి రోడ్లు సరిగా లేక నానా ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. చినుకు పడితే వీధులలో రోడ్లు అన్ని బూరదమయంగా మారి, రోడ్డుపై నీరు నిలిచిపోవడం వల్ల, రోడ్డుమీద నడవడానికి ఇబ్బందిగా ఉంటుందన్నారు. నీరు నిల్వ ఉండడం వలన దోమల పుట్టి, పెరిగి లార్వా రూపంలో ,ఇండ్లలో చేరి కుట్టడం వలన



మలేరియా బారిన పడుతున్నట్లు తెలిపారు. రెకార్డుతే, డొక్కాడని గిరిజన కుటుంబాలు వీష జ్వరాల వలన వైద్యశాలకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. మండల పరిధిలో సరైన వైద్యశాల లేనందున ఖమ్మం, కొత్తగూడెం పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. మండల కేంద్రంలో ఉన్న ఏకైక సులానగర్ ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను సివిల్ వైద్యశాల గా మార్చాలని గిరిజన కుటుంబాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన అన్నపురెడ్డిపల్లి మండలంలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దమ్మపేట మండలం, నాచారం గ్రామానికి చెందిన గద్దల రాధాకృష్ణ(30) ద్విచక్ర వాహనంపై కొత్తగూడెం వెళ్ళి తిరిగి వచ్చే క్రమంలో మర్రిగూడెం పంచాయతీ పరిధిలోని బుచ్చన్నగూడెం గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న ట్రాలి ఆటో ఢీకొని క్రింద పడటంతో తలకు తీవ్ర గాయాలు అయి అక్కడక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని కొత్తగూడెం మార్చురీకి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కాంపెల్లి కనకేష్ పటేల్ నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**– బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురువారం కొత్తగూడెం పర్యటన సందర్భంగా కొత్తగూడెంలో జాగృతి మీటింగ్ అనంతరం పాల్వంచ లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ నివాసానికి విచ్చేశారు. కాంపెల్లి కనకేష్ పటేల్ నూతన గృహ నిర్మాణం చేసుకొని గృహప్రవేశం చేసిన సందర్భముగా అప్పుడు వేరే కార్యక్రమాలు ఉండటం వలన కల్వకుంట్ల కవిత హాజరు కాలేకపోయినందున వారి నివాసానికి విచ్చేసి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)**– శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురువారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి పూజల అనంతరం వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదంను అందించారు. ఈ కార్యక్రమలలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలుని మర్యాదపూర్వకంగా కలిసిన రాము నాయక్



**చుంచుపల్లి సూర్య (మేజర్ న్యూస్)** – తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను చుంచుపల్లి మండలం 4 ఇంక్లైన్ బీఆర్ఎస్ ఇంచార్జ్ బానోత్ రాము నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమెతో అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని, కెసిఆర్ నాయకత్వంలో మేమందరం పనిచేస్తామని, కష్టపడి బీఆర్ఎస్ పార్టీని ముక్త కంఠముతో గెలిపించుకుంటామని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ జాగృతిని విజయ దిశగా నడిపించేందుకు కంకణ భద్రులే పనిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేగా కాంతారావును పరామర్శించిన తాత మధు, వనమా, గిరిబాబు





**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ను ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, కొత్తగూడెం మాజి శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు పరామర్శించారు. రేగా కాంతారావు మాతృమూర్తి నరసమ్మ బుధవారం ఆనారోగ్యంతో మరణించారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరసమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి కాంతారావు ను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘువ,స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర మహిళా శక్తి సంబరాలు



**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్)**- మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'ఇందిరా మహిళా శక్తి' పథకాన్ని అమలు చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహిళా సాధికారత కార్యక్రమంలో భాగంగా కరకగూడెం కుర్నవల్లి గ్రామంలో గురువారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకెపి సిసి విజయలక్ష్మి మాట్లాడారు. వడ్డీ లేని రుణాలు, మహిళా సాధికారత, ఉచిత బస్సు పథకం, ఆరు గ్యారెంటీలపై అవగాహన కల్పించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలుస్తోంది. అన్నారు. ఈ నెల 10 నుంచి 16 వరకు మహిళా సాధికారిత అంశాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ మారుతి, గ్రామ దీపిక ముత్యాల రమాదేవి. స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడిలో వైభవంగా "చండీహోమం"





**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)**- మండలపరిధిలోని కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురుపౌర్ణమిని పురస్కరించుకొని గురువారం "చండీహోమం" దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ హోమంలో 21 మంది దంపతులు ఒక్కొక్కరు రూ. 2516/- రుసుము చెల్లించి చండీహోమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు, వేదపండితులు చండీహోమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. అనంతరం చండీహోమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ గావించారు.

### పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారంను పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్ధ ప్రసాదములు స్వీకరిం చారు. ఈ కార్యక్రమాలలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, అడుసుమిల్లి సాయిబాబా, శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దిండిగాల రాజేందర్ జన్మదిన వేడుకలు

**లక్ష్మీదేవిపల్లిసూర్య (మేజర్ న్యూస్)**- టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనరీ నాయకులు మునిర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి దిండిగల రాజేందర్ పుట్టినరోజు రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ దేవి పల్లి మండల అధ్యక్షుడు కొట్ట వెంకటేష్, పాల్వంచ మండల అధ్యక్షుడు




రాజు గౌడ్, శ్రీను,విజయ్, రిజ్వాన్, సతీష్, రాజు, సాయి, లోకేశ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జాప్యం చేస్తే కాంట్రాక్ట్ రద్దు చేస్తాం





### సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ హెచ్చరిక

### మొదటి, రెండవ దశ లో చేపట్టిన ప్లాంట్ల నిర్మాణాలను అక్టోబర్ లోపు పూర్తి చేయాలి

### బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ పనులను ఆగస్టు లోపు పూర్తి చేయాలని ఆదేశం

### సోలార్ ప్లాంట్ల నిర్మాణాలపై జరిపిన సమీక్షలో సింగరేణి చైర్మన్

**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్)**- రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ చేపట్టిన సోలార్ ప్లాంట్ల నిర్మాణాలను ఒప్పందంలో పేర్కొన్న కాల పరిమితికి లోబడి పూర్తి చేయాలని, నిర్మాణ పనుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ఏజెన్సీల కాంట్రాక్టులు రద్దు చేస్తామని, బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ హెచ్చరించారు .హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై అధికారులు మరియు సంబధిత కాంట్రాక్టర్లతో ప్రత్యేకించి సమీక్షించారు. మొదటి దశలో ఇంకా పూర్తి చేయాల్సి ఉన్న 54.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం, రెండవ దశలో పూర్తి చేయాల్సి ఉన్న 67.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ల నిర్మాణ ప్రక్రియ పై ఆయన నిశితంగా సమీక్షించారు. ఈ నిర్మాణాలను నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయకుండా, తీవ్ర జాప్యం చేస్తున్న నిర్మాణ ఏజెన్సీలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిల్లుల చెల్లింపుల విషయంలో సింగరేణి సంస్థ నుంచి ఎటువంటి జాప్యం లేనప్పటికీ నిర్మాణ సంస్థలు తమ పనులను సకాలంలో పూర్తి చేయకపోవడం శోచనీయమన్నారు. ఇకనైనా సరే ఇచ్చిన పనులను అక్టోబర్ నెల నాటికి వేగంగా పూర్తి చేయాలని కోరారు. ఇకపై ఎటువంటి పొడిగింపులు ఉండవని స్పష్టం చేశారు. నిర్మాణ ఏజెన్సీలకు ఇదే చివరి అవకాశంగా భావించాలని,నిర్మాణాలను అక్టోబర్ కల్లా పూర్తి చేయనట్లయితే సదరు ఏజెన్సీకి ఇచ్చిన కాంట్రాక్టును రద్దు చేయడం జరుగుతుందని, పనుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహించిన వారిని కంపెనీలో బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని కూడా ఆయన హెచ్చరించారు. నిర్మాణ పనులను అక్టోబర్ నెల కల్లా పూర్తి చేయడానికి సింగరేణి సోలార్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్లాంట్ల పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయించకపోతే సంబంధిత అధికారుల పనితీరును వారి సర్వీస్ రికార్డులతో నమోదు చేస్తామని హెచ్చరించారు. మందమర్రిలో 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కు అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం (బి.ఇ.ఎస్.ఎస్) వ్యవస్థ పనులను కూడా ఆగస్టు లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు కాగా కేంద్ర ప్రభుత్వ సూర్య ఘర్ యోజన పథకం కింద సింగరేణిలో వివిధ భవనాలపై చేపట్టిన 32.75 మెగావాట్ల రూఫ్ టాప్ ప్లాంట్ల నిర్మాణపు పనులన్నీ డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి. సత్యనారాయణ రావు, ఈడీ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, జనరల్ మేనేజర్ (సోలార్) బి.సీతారామం, జనరల్ మేనేజర్ (వర్క్ షాప్) ఫ్రిజరాల్డ్, పీపీడీ(హెచ్‌వోడీ) విశ్వనాథరాజు, సంబంధిత ఏరియా ఇంజినీర్లు, సోలార్ ప్లాంట్ల ఇంజినీర్లు, వర్క్ షాప్ ఇంజినీర్లు మరియు వివిధ కాంట్రాక్టు ఏజెన్సీల ప్రతినిధులు సమీక్షలో పాల్గొన్నారు.